నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
గురువారం 14, డిసెంబర్ 2023 16 పేజీలు








## రాష్ట్రపతి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన ఆర్డీవో



2 లో..

# బెల్టుషాపులకు చెక్..!

- హామీ అమలుకై చర్యలు
- కార్యాచరణపై దృష్టిసారించిన అధికారులు





ప్రభాతవార్త, సూర్యాపేట

గ్రామాలు, పట్టణాల్లో బెల్టుషాపులు పెద్ద సంఖ్యలో నిర్వహిస్తున్నారు. కొన్నేళ్లుగా ఈ షాపులు యధేచ్చగా కొనసాగుతున్న సంగతి తెలిసిందే. ప్రభుత్వానికి ఆదాయ మార్గాలను కల్పిస్తున్నప్పటికీ కొత్తగా కొలువుదీరిన కాంగ్రెస్ ప్రభుత్వం బెల్టుషాపులకు చెక్ పెట్టే దిశగా పావులు కదుపుతుంది. సంబంధిత శాఖ అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిర్వహించిన సమీక్షా సమావేశంలో బెల్టుషాపులను బంద్ చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించడంతో ఆ దిశగా అధికారులు దృష్టిసారించారు. కార్యాచరణను రూపొందిస్తున్నారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ మేనిఫెస్టోలో అధికారంలోకి రాగానే బెల్టుషాపులను రద్దు చేస్తామని పేర్కొంది. అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజలకు ఇచ్చిన మాటను నిలుపుకునేందుకు గాను బెల్టుషాపుల మూసివేతపై ముఖ్యమంత్రి దృష్టిసారించారు. ఈ క్రమంలోనే ఒక్కొక్క హామీని నెరవేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం పాలనలో దూకుడు పెంచింది.

వివరాలు 2 లో..

## సోనియా, రాహుల్‌ను కలిసిన ఉత్తమ్ దంపతులు



హుజూర్‌నగర్‌టౌన్ డిసెంబర్ 13 ప్రభాతవార్త

నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి దంపతులు బుధవారం న్యూఢిల్లీలో కాంగ్రెస్‌పార్టీ అధినేత్రి సోనియాగాంధీ, ఏఐసిసి నాయకులు రాహుల్‌గాంధీలను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల్లో పోటీ చేసేందుకు అవకాశం కల్పించి గెలిచిన తర్వాత మంత్రి పదవి ఇవ్వడంపట్ల సోనియాగాంధీ, రాహుల్‌గాంధీలకు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గేను ఆయన ఈ సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛంతో కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆయన పార్లమెంట్‌కువెళ్లి స్పీకర్ ఓంబిర్లాను కలిసి నల్లగొండ పార్లమెంట్ సభ్యత్వానికి రాజీనామా సమర్పించారు.

2లో...

## గత పాలకుల నిధుల కేటాయింపులపై శ్వేత పత్రం విడుదల

**జిల్లాలో పెండిగ్‌లో ఉన్న ఎస్ఎల్‌బిసి టన్నెల్‌కు నిధులు కేటాయించి పూర్తి చేయాలి**

**సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**




నల్లగొండ అర్బన్, ,ప్రభాతవార్త: గత పది సంవత్సరాలలో బిఆర్ఎస్ ప్రభుత్వం కేటాయించిన నిధులపై శ్వేతపత్రం విడుదల చేసి సమగ్రమైన విచారణ జరిపించాలని రాష్ట్రంలో ప్రజలు కోరుకునే పాలన కోసం కమ్యూనిస్టుల వాణి అసెంబ్లీలో వినిపిస్తానని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. కొత్తగూడెం ఎమ్మెల్యేగా గెలుపొందిన సాంబశివరావు నల్లగొండ సిపిఐ జిల్లా కార్యాలయంలో జిల్లా సమితి ఆధ్వర్యంలో బుధవారం ఆత్మీయ సన్మానం నిర్వహించారు.

2లో...

# బెల్టుషాపులకు చెక్..?

మొదటి పేజీ తరువాయి

మేనిఫెస్టోలో పేర్కొన్న అంశాలను అమలు చేయకపోతే ప్రజల ను ండి వ్యతిరేకత వస్తుందేమోననే ఉద్దేశ్యంతో ఒక్కొక్కటిగా ప్రభుత్వం అమలు చేస్తుంది. రాష్ట్రంలో 12769 గ్రామపంచాయితీలు ఉన్నాయి. ఒక్కొక్క గ్రామంలో తక్కువలో తక్కువగా ఐదు బెల్టుషాపులు నిర్వహిస్తున్నారు. కొని ్న గ్రామాల్లో 10 వరకు బెల్టు షాపులు ఉన్నాయి. రాష్ట్రంలో వేల సంఖ్యలో బెల్టుషాపులు ఉన్నట్లు ఎక్సైజ్ శాఖ పేర్కొంటుంది. గ్రామపంచాయితీలకు అనుబంధ గ్రామాల్లో సైతం బెల్టుషాపులు నిర్వహిస్తున్నారు. ఈ షాపులతో పలు సమస్యలు ఉత్పన్నమవుతుండడంతో ప్రభుత్వం క్లోజ్ చేసే దిశగా కసరత్తు చేస్తుంది. ఎక్సైజ్ శాఖకు ప్రభుత్వానికి సంవత్సరానికి సుమారుగా కోట్లల్లో ఆదాయం వస్తుంది. వీటిని మూసివేస్తే ఆదాయం తగేగ అవకాశం ఉన్నప్పటికీ ఇచ్చిన హామీని నిలబెట్టుకునేందుకు బెల్టు షాపులను రద్దు చేసేందుకు చర్యలు చేపట్టింది. ఈ మేరకు ఎక్సైజ్ శాఖ అధికారులు కార్యాచరణ ప్రణాళికను రూపొందించి అమలుకు కసరత్తు చేస్తున్నారు. గ్రామాల్లో బెల్టుషాపుల నిర్వహణతో మందుల బాబులకు సౌకర్యంగా ఉన్నప్పటికీ మద్యానికి బానిసలయ్యే వారి సంఖ్య పెరుగుతుంది. దీంతో పలు కుటుంబాల్లో సమస్యలు కూడా ఉత్పన్నమవుతున్నాయి. అంతే కాకుండా గ్రామాల్లో గొడవలు కూడా చోటుచేసుకుంటున్నాయి. ప్రస్తుత ం ప్రతి మండల కేంద్రంలో రెండు నుండి మూడు బెల్టుషాపులు నిర్వహిస్తున్నారు. మండల కేంద్రాల నుండే మద్యాన్ని తీసుకుపోయే అవకాశం ఉన్నందున గ్రామాల్లో బెల్టుషాపులు ఎందుకని ప్రభుత్వం భావిస్తుంది. ఈ షాపుల నిర్వహణతో గ్రామాల్లో కొంత మందికి ఉపాధి దొరుకుతున్నప్పటికీ నిబంధనలకు వ్యతిరేకమని పలువురు పేర్కొంటున్నారు. గ్రామాల్లో బెల్టుషాపులు నిర్వహించే వారు మండల కేంద్రాల్లోని మద్యం షాపుల నుండి కొనుగోలు చేసుకుని వెళ్తున్నప్పటికీ ప్రభుత్వం మాత్రం బెల్టుషాపులను రద్దు చేసే విషయంలో గట్టి పట్టుదలతో ఉంది. బెల్టుషాపుల పేరుతో గ్రామాల్లో సిట్టింగ్‌లు కూడా ఏర్పాటు చేస్తుండడంతో సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. మద్యం విపరీతమైన అమ్మకాలతో కల్లు గీత వృత్తి ఆదరణ కోల్పోతుంది. గీత కార్మికులు ఉపాధి కోల్పోయే పరిస్థితి నెలకొంది. ఇప్పటికే చాలా చోట్ల గీత కార్మికులు ఉపాధి కోల్పోయిన దాఖలాలు ఉన్నాయి. ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టిసారించి జీవనాన్ని కొనసాగిస్తున్నారు. కొందరు గీత కార్మికులు కల్లు గీత వృత్తినే నిలిపివేశారు. ఒకప్పుడు కల్లు గీత వృత్తికి ఎంతో ఆదరణ ఉండేది. రాను రాను తగ్గిపోతుండడంతో గీత కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో పట్టణాలకే పరిమితమైన మద్యం దుకాణాలు ప్రస్తుతం మండల కేంద్రాలకు విస్తరించడం, ఆ తరువాత గ్రామాల్లో బెల్టు షాపులు వెలవడం, మద్యానికి బానిసలయ్యే వారి సంఖ్య పెరగడం, సమస్యలు ఉత్పన్నం కావడం తదితర అంశాలను పరిగణనలోకి తీసుకున్న ప్రభుత్వం గ్రామాల్లో బెల్టుషాపుల రద్దే లక్ష్యంగా నిర్ణయించింది. ఇక మద్యం దుకాణాలు మండల కేంద్రాలు, పట్టణాలు, నగరాలకే పరిమితం కానున్నాయి. రెండు, మూడు రోజుల్లో బెల్టుషాపుల బంద్ విషయంలో కార్యాచరణ ప్రకటించే దిశగా అధికారులు చర్యలు చేపట్టారు.

# రాష్ట్రపతి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన ఆర్డీవో



**భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:** రాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో భూధాన్‌పోచంపల్లిలో బుధవారం ఆర్డిఓ జగన్నాథ రావు ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా బాలాజీ ఫంక్షన్ హాల్ తో పాటు రంజిత్ యూనిట్‌లోని ఏర్పాట్లతో పాటు ఎలిఫెంట్ కోసం స్థానిక పోలీస్ స్టేషన్ సమీపంలో స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మౌలిక వసతులతో పాటు పిచ్చి చెట్లు చేయడంతో పాటు ఎలిఫర్డ్ కోసం స్థలాన్ని పూర్తిగా శుభ్రపరచాలని అధికారులను ఆదేశించారు. వీరితో పాటు అడిషనల్ డిడి సిపి రవికుమార్, చేనేత జోలి ఏడి విద్యాసాగర్, ఆర్ అండ్ బి ఈ.శంకరయ్య, ఎమ్మార్వో వీరాభాయ్, ఆర్ఐ వెంకట రెడ్డి, మున్సిపల్ సీనియర్ అసిస్టెంట్ రాజేష్ తదితరులు ఉన్నారు.

# గత పాలకుల నిధుల కేటాయింపులపై శ్వేత పత్రం విడుదల

మొదటి పేజీ తరువాయి

అనంతరం నిర్వహించిన ప్రెస్ మీట్‌లో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో జరిగిన ఎన్నికలలో కెసిఆర్ నిరంకుశ పాలనకు చరమగీతం పాడిన స్వేచ్ఛ, వాయువులు పీల్చుకునే విధంగా సంతోషంతో ఉన్నారన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు కనబడని నిర్భందాన్ని ఎదుర్కొన్నారని ఆవేదనవ్యక్తం చేశారు. నీళ్ళు, నిధులు,దారి మళ్లింపుపై సమగ్ర విచారణ జరిపి వారిపై చర్యలు తీసుకొని శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ సంస్థలు అయిన సింగరేణి, విద్యుత్, ఆర్టీసి సంస్థలను పూర్తిగా నష్టాలలోకి నెట్టి వాటిపై వచ్చిన లాభాలను దారి మళ్ళించారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారంటీలతో పాటు ప్రజా సమస్యలు, అభివృద్ధిపై దృష్టి సారించాలని వాటికి తమ సహకారం ఉంటుందన్నారు. నల్లగొండ జిల్లాలో దశాబ్దాల కాలంగా పెండింగ్‌లో ఉన్న ఎస్‌ఎల్‌బిసి టన్నెల్ పూర్తి చేయకుండా నిర్లక్ష్యం చేస్తూ నిధులు కేటాయించలేదని విమర్శించారు. సిపిఐ జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ గత 2005 వైఎస్ఆర్ హయాంలో శంకుస్థాపన చేసిన ఎస్‌ఎల్‌బిసి టన్నెల్ 80శాతం పూర్తి చేయడానికి గత కెసిఆర్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని ఆరోపించారు. తక్షణమే ఎస్‌ఎల్‌బిసి పూర్తి కోసం ప్రభుత్వం రూ. 2వేల కోట్లు నిధులు కేటాయించాలని అందుకోసం ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఉన్న ఇద్దరు మంత్రులు కృషి



చేయాలని కోరారు. అనంతరం పలువురు ఎమ్మెల్యే కూనంనేని శాలువాలు, బొకెలతో సత్కరించారు. సమావేశంలో జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నరసింహారెడ్డి,జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి,లొడంగి శ్రవణ్‌కుమార్, నాయకులు ఉజ్జని రత్నాకర్‌రావు, మల్లేపల్లి ఆదిరెడ్డి, మునుగోడు మాజీ ఎమ్మెల్యే ఉజ్జని యాదగిరిరావు, పబ్బు వీరస్వామి, బొలుగూరి నరసింహ, గురిజ రామచంద్రం, నల్పరాజు రామలింగయ్య, టి. వెంకటేశ్వర్లు, ఆర్.అంజాచారి, బంటు వెంకటేశ్వర్లు, బి. వెంకటరమణ,గిరి, రాము, ప్రజాసంఘాల బాధ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ పూజారికి ఘన సన్మానం

కట్టంగూర్, డిసెంబర్ 13, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని శ్రీలక్ష్మీనారాయణ స్వామి ఆలయంలో బుధవారం గత నెల రోజులుగా కార్తీక మాస పూజలు కన్నుల పండువగా జరుగుతున్న విషయం విదితమే. బుధవారం పోలిపాడ్యమి సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను పెద్దఎత్తున భక్తులు పాల్గొని నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయ పూజారి శ్రీరామడుగు శ్రీనివాసశర్మ శశిరేఖా దంపతులను పెద్దఎత్తున భక్తులు సన్మానించి ఆశీర్వచనం తీసుకున్నారు. ఈకార్యక్రమాల్లో ఇల్లందుల కృష్ణమూర్తి మణెమ్మ, ఇల్లందుల రామ్మూర్తిసంధ్య, రాపోలు వెంకటేశ్వర్లులక్ష్మి, రెడ్డిపల్లి సైదులుసైదమ్మ, గుండు వెంకన్న స్వరూప,చేగోని సైదులులక్ష్మి, కడవేరు మల్లికార్జున్ కృష్ణవేణి, చేగోని చంద్రయ్యవెంకటమ్మ, కోమటి భాస్కర్ పారిజాత, దేవులపల్లి శ్రీహరి దంపతులతో పాటు కొత్త రాంమూర్తిశోభ,బండారు నాగమ్మ, కొంపెల్లి మంగమ్మ, మీలా సంతోషి, కోమటి సుశీల,పిల్లల మర్రి వజ్రమ్మ,జెల్లా ఇందిరమ్మ,లింగంపల్లి కల్పన, శ్రీపాద లలిత, రమ్య, పిల్లలమర్రి భవాని, సీనియర్ జర్నలిస్టు ఇల్లెందుల గోపీనాథ్, కాపుగంటి గోపి,బండారు అరుణ్ కుమార్, ఒరుగంటి హరిబాబు, ఒరుగంటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రెండో రోజు కొనసాగిన గ్రామీణ తపాలా ఉద్యోగుల సమ్మె

## సమ్మెను విచ్చిన్నం చేసే ప్రయత్నంలో అధికారులు



**పెన్‌పహాడ్, డిసెంబర్ 13, ప్రభాతవార్త:** గ్రామీణ తపాలా ఉద్యోగుల వారి సమస్యల సాధన కోసం దేశవ్యాప్తంగా చేపట్టిన నిరవదిక సమ్మె బుధవారం రెండవ రోజుకు చేరుకుంది. తెలంగాణ వ్యాప్తంగా ఈ సమ్మె రెండో రోజు నాటికి తెలంగాణ సర్కిల్లో 90 శాతం నమోదైనట్లు యూనియన్ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా కోదాడలోని ఉపతపాల కార్యాలయం వద్ద నిర్వహించిన సమ్మెలో ఏఐజిడిఎస్‌యు, ఎన్‌యుజిడిఎస్‌యు సంఘాల జిడిఎస్ పిజెసీఏ సూర్యాపేట కన్వీనర్ జి. నాగరాజు పాల్గొని మాట్లాడారు. గత 150 సంవత్సరాలుగా తపాల శాఖలో వెట్టి చాకిరిలో మగ్గుతున్న గ్రామీణ తపాలా ఉద్యోగులు గత ఆరు సంవత్సరాల క్రితం ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమలేష్ చంద్ర కమిటీ సిపారసులోని న్యాయమైన డిమాండ్లను పరిష్కరించడంలో విఫలమైందని అందుకే దశలవారిగా ఆందోళన నిర్వహించినప్పటికీ ప్రభుత్వం, తపాలా శాఖ పట్టించుకోకపోవడంతో నిరవదిక సమ్మె చేపట్టడం జరిగిందన్నారు. గ్రామీణ తపాలా ఉద్యోగులకు ఎనిమిది గంటల పని దినాలు కల్పించి ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా అన్ని రకాల సౌకర్యాలు అందించాలని, సీనియర్ ఉద్యోగులకు 12, 24, 36 సర్వీస్ ప్రకారం అదనపు ఇంక్రిమెంట్‌లు అందించాలని, గ్రాట్యుటీ, గ్రూప్ ఇన్సూరెన్స్ ఐదు లక్షలకు పెంచాలని సానుకూలంగా సమ్మె చేస్తుంటే సమ్మె శాతం అనూహ్యంగా పెరగడంతో స్థానికంగా ఉన్న ఉన్నతాధికారులు గ్రామీణ తపాలా ఉద్యోగులను మూడు సంవత్సరాల లోపు సర్వీస్ ఉన్న వారిని వెంటనే విధులకు జాయిన్ కావాలని లేనియెడల టర్మనేట్ చేస్తామని ఉద్యోగులను బెదిరింపులకు గురిచేస్తున్నారని ఎన్నాళున్నా ఈ వెట్టి చాకిరితోనే మగ్గాలా రాజ్యాంగంలో ప్రతి పౌరుడికి హక్కులు సాధించుకోవడం కోసం సమ్మె చేసే హక్కు ఉన్నప్పటికి వారి చేత అదనపు పని చేయించుకొని న్యాయమైన డిమాండ్ల పరిష్కరించమంటే బెదిరింపులకు గురి చేయడం ఎంతవరకు న్యాయమన్నారు. ఈ బెదిరింపులకు ఎవరు భయపడవద్దని సమస్యలు సాధించేవరకు ప్రతి ఒక్కరూ సమ్మెలో కొనసాగాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సిహెచ్ పుల్లయ్య, శ్రీకాంత్, మల్లయ్య, గోపి, మంగ్త, అనూష, దివ్య, వీరబాబు, నజీర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే వీరేశాన్ని సన్మానించిన అంగన్‌వాడీలు

కట్టంగూర్, డిసెంబర్ 13, ప్రభాతవార్త



నూతనంగా ఎన్నికైన నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశాన్ని బుధవారం కట్టంగూర్ మండలంలోని అంగన్‌వాడీ కార్యకర్తలు నకిరేకల్‌లోని ఎమ్మెల్యే వీరేశం ఇంటికి తరలివెళ్లి ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా పలువురు అంగన్‌వాడీ కార్యకర్తలు ఎమ్మెల్యే వీరేశం దంపతులను, నకిరేకల్ ఎంపిపి బచ్చుపల్లి శ్రీదేవిగంగాధర్‌ను శాలువాలు,పూలమాలలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు మేకల బిక్షమమ్మ, యర్కల పద్మావతి, తొట్ల మంగమ్మ, నర్సింగ్ చంద్రకళ, మంగమ్మ, మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన అంగన్‌వాడీ టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులకు ఇచ్చిన హామీలను కొత్త ప్రభుత్వం అమలు చేయాలి

నల్లగొండ అర్బన్, డిసెంబర్ 13,ప్రభాతవార్త:

గత ఎన్నికల్లో రాష్ట్ర ప్రభుత్వం కార్మిక వర్గానికి ఇచ్చిన హామీలు అమలు చేయాలని ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం నల్లగొండలో జరిగిన ఏఐటియుసి జిల్లా ఆఫీసర్ బేరర్స్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల జరిగిన రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మెనిఫెస్టోలో చేర్చిన విధంగా అసంఘటిత రంగా కార్మికులకు సమగ్ర చట్టం రూపొందించాలని కనీస వేతన చట్టాలు సక్రమంగా అమలు చేయాలని, శ్రమ దోపిడిని అరికట్టాలని రాష్ట్ర నూతన ప్రభుత్వాన్ని కోరడం జరిగింది.రాష్ట్రంలో కాంట్రాక్టు వ్యవస్థను రద్దుచేసి కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, పిఎఫ్, ఈఎస్ఐ సక్రమంగా అమలు చేయాలని ఆయన కోరారు. ఈ ప్రభుత్వము మీద కార్మికలోకం ఎన్నో ఆశలు పెట్టుకొని ఎన్నికలలో ఓట్లు వేసి గెలిపించారని గత బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్ర కార్మిక వర్గాన్ని తీవ్ర ఇబ్బందులు పాలు చేసిందని దానికి నిరసనగా కార్మికలోకం టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని వ్యతిరేకంగా ఓటు ఓడించారని పేర్కొన్నారు. ఈ సమావేశానికి ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు నూనె రామస్వామి అధ్యక్షత వహించగా జిల్లా ఆఫీస్ బేరర్స్ ఎండి సయ్యద్, కెఎస్‌రెడ్డి,నూనె వెంకటేశ్వర్లు, దోటి వెంకన్న, పానేమ్ వెంకటరావు, దోనకొండ వెంకటేశ్వర్లు బరిగల వెంకటేష్, విశ్వనాథుల లెనిన్ తదితరులు పాల్గొన్నారు.




# రఘువీర్ అతిధ్యాన్ని స్వీకరించిన సిఎం రేవంత్

హాలియా, ప్రభాతవార్త, డిసెంబర్ 13:



మాజీ సీఎల్‌పీ నేత కుందూరు జానారెడ్డి తనయుడు టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుందూరు రఘువీర్‌రెడ్డి అతిధ్యం మేరకు బుధవారం హైదరాబాద్‌లోని వారి నివాసంలో సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొని విందు స్వీకరించారు. వారితో పాటు మంత్రి కొండా సురేఖ దంపతులు, నాగార్జున సాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి, సీనియర్ నాయకులు షబ్బీర్ అలీ, తదితరులు కూడా విందులో పాల్గొన్నారు.

# ముగిసిన ఎంజియు అథ్లెటిక్ పోటీలు

నార్కట్‌పల్లి, డిసెంబర్ 13 ప్రభాతవార్త



ఎంజియు వేదికగా జరుగుతున్న అథ్లెటిక్ పోటీలు బుధవారంతో ముగిశాయి.స్త్రీ పురుషులకు మొత్తం 32 అంశాలలో నిర్వహించిన క్రీడా పోటీలలో ఎంజియూ పరిధిలోని డిగ్రీ మరియు పిజీ కాలేజి విద్యార్థులు పాల్గొనగా పురుషుల విభాంగంలో ఓవరాల్ ఛాంపియన్‌గా ఎస్ ఎల్ ఎన్ ఎస్ భువనగిరి డిగ్రీ కళాశాల విద్యార్థులు, మహిళల విభాగంలో తెలంగాణ సోషల్ వెల్ఫేర్ ఆర్ట్స్ మహిళా డిగ్రీ కళాశాల భువనగిరి విద్యార్థినులు విజేతలుగా నిలిచారు.గెలుపొందిన వారిని స్పోర్ట్స్ సెక్రటరి డా॥జి.ఉపేందర్ రెడ్డి అభినందిచి పథకాలను అందజేశారు. ప్రణాళికాబద్ధంగా విజయవంతంగా అన్ని క్రీడాంశాలను నిర్వహించిన స్పోర్ట్స్ బోర్డు సెక్రటరీ మరియు అధ్యాపకులను ఉపకులపతి ఆచార్య గోపాల్ రెడ్డి మరియు రిజిస్ట్రార్ ఆచార్య అలువాల రవిలు అభినందించారు.కార్యక్రమంలో ఆర్గనైజింగ్ సెక్రటరీలు డా॥రమావత్ మురళి, డా॥శ్రీనివాస్ రెడ్డి, పాండు, వివిధ కళాశాలల పీడీలు, నిర్వాహక వాలంటీర్లుగా వ్యవహరించిన బిపిఈడి విద్యార్థినీ విద్యార్థులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేకు వేదాశీర్వచములు, శుభాభినందనలు

నార్కట్‌పల్లి, డిసెంబర్ 13 ప్రభాతవార్త



నకిరేకల్ శాసన సభ్యులుగా గెలుపొందిన కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే వేముల వీరేశంకు ఆయన గెలుపు పట్ల అభినందనలు తెలుపుతూ మండలంలోని శాపల్లి శ్రీ కమలాద్రి లక్ష్మీనర్సింహ్మాస్వామి దేవాలయ అర్చకులు కారంపూడి నర్సింహ్మాచార్యులు ఆలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన స్వామి వారి శేష వస్త్రములు మరియు తీర్థప్రసాదాలను బుధవారం అందజేసి వేదాశీర్వచనాలను అందించారు.నియోజకవర్గ ప్రజలకు మంచి సేవలందించి వారి అభివృద్ధికి కృషి చేసే శక్తిని ఆ భగవంతుడు ప్రసాదించాలని వారు ఆశీస్సులను అందించారు.కార్యక్రమంలో సిద్దగోని స్వామి గౌడ్ మరియు నాయకులు పాల్గొన్నారు.

# న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని పోస్టల్ ఉద్యోగుల సమ్మె

హాలియా, ప్రభాతవార్త, డిసెంబర్ 13:




తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ పోస్టల్ ఉద్యోగులు హాలియాలో బుధవారం నిరవధిక సమ్మె నిర్వఇహించారు. ఈసంద ర్భంగా పలువురు పోస్టల్ ఉద్యోగులు మాట్లాడుతూ పోస్టల్ ఉద్యోగులకు ఎనిమిది గంటల పని దినాలు కేటాయించాలని, పెన్షన్ మంజూరు చేయాలని, సీనియర్ జీడీఎస్ ఉద్యోగులకు 12, 34, 36 సంవత్సరాల సర్వీస్‌కు అదనపు ఇంక్రిమెంట్లు మంజూరు చేసి అర్థిక ఉన్నత కల్పించాలని కోరారు. కమలేస్ చంద్ర కమిటీ సిఫారసు చేసిన బంచింగ్‌ను అమలు పరచాలని డిమాండ్ చేశారు. ఎస్‌డీబీఎస్‌కు బీడీఎస్ కాంట్రిబ్యూషన్‌ను 10 శాతం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇన్సెంటివ్ కమీషన్ పద్ధాతిని రద్దు చేసి జీడీఎస్‌లో చేసే ప్రతి పనిని వర్క్‌లోడ్‌లోకి తీసుకోవాలని కోరారు. ఐపీపీబీ, అర్‌పీఎల్ఐ, పీఎల్ఐ, ఎన్‌అర్‌ఈజీఎస్ వంటి అన్ని రకాల సేవింగ్స్‌ను పనిభారంలోకి తీసుకోవాలని వారు కోరారు. కార్యక్రమంలో టీవీ రమణరావు, కె.శ్రీనివాస్‌రెడ్డి, గార్లపాటి శ్రీనివాస్, ఎం. సబితా, జావిద్, రామేశ్వరీ, అన్వర్, అర్.సైదులు, బీపీఎంఎస్, ఏబీపీఎంఎస్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నగర సంకీర్తన

నార్కట్‌పల్లి, డిసెంబర్ 13 ప్రభాతవార్త



నార్కట్‌పల్లి పట్టణ కేంద్రంలో గల శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో 22వ మండల పూజా మహోత్సవంలో భాగంగా బుధవారం స్వామి వారి నగర సంకీర్తన గ్రామంలో ఘనంగా ఎంతో కనువిందుగా జరిగింది.ఆలయ చైర్మన్ బెల్లి వెంకటేశ్వర్లు గురుస్వామి ఆధ్వర్యంలో గ్రామంలోని పురవీధులలో మేళతాళాలతో స్వామి వారి నగర సంకీర్తనలో ఆయ్యప్ప మాటాధరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.గ్రామస్థులు అడుగడుగునా వారికి నీరాజాలు పడుతూ తమ భక్తిని చాటుకున్నారు. కార్యక్రమంలో దేవుని నర్సింహ్మా గురుస్వామి,మట్టిపల్లి యాదగిరి గురుస్వామి, తమిళ్ళ శ్రీను గురుస్వామి, రాపర్తి మమోహన్ గురుస్వామి, పుల్లెంల శ్రీను గురుస్వామి, గడ్డం శివరాం గురుస్వామి, పర్రెపాటి గోపాల్ గురుస్వామి, జక్కలి సతీష్ గురుస్వామి, మేడబోయిన మల్లేష్ గురుస్వామి అయ్యప్న సాములు, హనుమాన్ మాలాధరులు తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి దేవాలయంలో ఘనంగా మండల పూజ మహోత్సవం

పాల్గొన్న పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి

నల్లగొండ అర్బన్, డిసెంబర్ 13,ప్రభాతవార్త:



నల్లగొండ పట్టణంలోని కలెక్టరేట్ వద్ద గల శ్రీశ్రీశ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో బుధవారం మండల పూజా మహోత్సవాన్ని కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి నల్లగొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుమ్ముల మోహన్‌రెడ్డి,జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల పూజా మహోత్సవానికి అయ్యప్ప స్వాములు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిసిసిబి డైరెక్టర్ పాశం సంతప్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు కోమటిరెడ్డి పృధ్వీ ధర్‌రెడ్డి, పోలే జయకుమార్,నాగేశ్వర్‌రావు, ఆలయ గురుస్వామి రాంపాటి శ్రీనివాస్,ఆలయ అర్చకులు శ్రవణ్ కుమార్ శర్మ, సురేష్‌శర్మ, బి. మదన్మోహన్ కందుల బాలరాజు,రమణ తదితరులు పాల్గొన్నారు.

# డిపోను పునరుద్ధరించాలి

నార్కట్‌పల్లి, డిసెంబర్ 13 ప్రభాతవార్త



నార్కట్‌పల్లి ఆర్‌టిసి డిపోను తిరిగి పునరుద్ధరించాలని కోరుతూ డిపో ఉద్యోగులు మరియు కార్మికులు నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశంను కోరారు.ఇటీవలి జరిగిన ఎన్నికలలో భారీ మెజార్టీతో గెలిచిన ఆయనను ఆర్‌టిసి వారు కలుసుకుని శుభాభినందనలు తెలుపుతూ ఈ మేరకు ఆయనకు మెమొరాండంను సమర్పించారు.ఎమ్మెల్యేను సన్మానించిన వారిలో బోయపల్లి భూషణ్, ఆర్.శేఖర్, ఏ.వెంకయ్య, నడింపల్లి మల్లేష్, ఎస్.నరసింహ,జంగయ్య, నాగచారి, వీరయ్య, ఎంఎం రెడ్డి, ఇజ్రాయిల్, కొండ వెంకన్న, ఎన్.శ్రీను, సిహశ్రీచ్ కుమార్, పరమేశ్ తదితర ఆర్‌టిసి ఉద్యోగులు ఉన్నారు.

## మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన ఎంపిపి ఉమాదేవి

సంస్థాన్‌నారాయణపురం, డిసెంబర్, 13 ప్రభాతవార్త



సంస్థాన్‌నారాయణపురం మండల కేంద్రంలోని గిరిజన బాలుర గురుకుల పాఠశాలను బుధవారం ఎంపిపి గుత్తా ఉమాదేవి ప్రేమ్‌చందర్‌రెడ్డి ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థులకు వడ్డించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠశాలలో నెలకొన్న సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఏపూరి సతీష్, జక్కిడి చంద్రారెడ్డి, ఉప్పల కృష్ణ, చెరుకుపల్లి భాస్కర్, రాచకొండ రమేష్‌బాబు, అందె యాదయ్య, జక్కలి యాదయ్య, బూషన్, ఉప్పల వెంకటేశం, గునిగంటి రాజు, ఉప్పల నాగరాజు, రాసమల్ల వీరస్వామి, బాకారం శ్రీనివాస్, చెరుకుపల్లి శివ, అబ్బగోని వంశీ తదితరులున్నారు.

## సిఎం రేవంత్‌రెడ్డిని కలిసిన సర్పంచుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు యాదయ్య

సంస్థాన్‌నారాయణపురం, డిసెంబర్, 13 ప్రభాతవార్త



రాష్ట్ర ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన రేవంత్‌రెడ్డిని తెలంగాణ సర్పంచుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు సుర్వి యాదయ్యగౌడ్ బుధవారం సచివాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. సర్పంచులు గ్రామాల్లో చేసిన వైకుంఠ దామం, రైతు వేదికలు, గ్రామ పంచాయతీ భవనాలు, సిసి రోడ్ల నిర్మాణాలకు సంబంధించిన బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని, సత్వరం వాటిని విడుదల చేసి సర్పంచులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొలను శ్రీనివాస్‌రెడ్డి, గణేష్, కవిత, దామోదర్, కొండల్ తదితరులున్నారు.

## వృత్తి విద్యా కోర్సులను ఉపయోగించుకోవాలి

నడిగూడెం, డిసెంబర్ 13 ప్రభాతవార్త

స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వృత్తి విద్యా కోర్సుల విద్యార్థులు ఆన్ ద జాబ్ ట్రైనింగ్ శిక్షణలో భాగంగా నిర్వహించిన క్షేత్ర ప్రదర్శనను జిల్లా ఇంటర్ విద్యాశాఖ అధికారి జానపాటి కృష్ణయ్య బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు వృత్తి విద్యా కోర్సులను ఉపయోగించుకోవాలన్నారు. ఈ కోర్సులను పూర్తి చేయడంతో ఉపాధి అవకాశాలు కలుగుతాయన్నారు. ఇంటర్ బోర్డు నిర్వహిస్తున్న ఓజెటి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎం. సోమయ్య, లెక్చరర్లు శ్రీధర్, కృష్ణ, మహేష్, వీరన్న, మదార్, నగేష్, ధనుంజయ్ తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే బాలు నాయక్‌ను సన్మానించిన సర్పంచ్

–రాటకొండ రుద్రమదేవి నరేంద్ర ప్రసాద్

చింతపల్లి ప్రభాతవార్త:

దేవరకొండ నియోజకవర్గం ఎమ్మెల్యేగా నేనావత్ బాలు నాయక్ గెలుపొంది ప్రమాణస్వీకారం చేసి నియోజకవర్గానికి తిరిగి వచ్చిన సందర్భంగా దేవరకొండలోని ఆయన నివాసంలో మంగళవారం కుర్మేడ్ గ్రామ సర్పంచ్ రాటకొండ రుద్రమదేవి నరేంద్ర ప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛాన్ని అందించి శుభాకాంక్షలు తెలిపారు. వారి వెంట ఉప సర్పంచ్ పెంటమల్ల జంగయ్య, వార్డు సభ్యులు పి.అయోధ్య, కే.రాములు, చిలువేరు జంగయ్య, గ్రామ కాంగ్రెస్ నాయకులు, గ్రామ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గజ్జ అనిల్, కాంగ్రెస్ మైనార్టీ గ్రామ అధ్యక్షుడు ఎండి.ఇబ్రహీం, ఎండి.జహంగీర్, గాధగోని వెంకటయ్య, వినోద్ యాదగిరి, గౌని పాండయ్య తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన కంకణాల వెంకట్ రెడ్డి

చింతపల్లి ప్రభాతవార్త:



చింతపల్లి మండలం కుర్మేడు ఎక్స్ రోడ్డు గౌని చంద్రయ్య ఫంక్షన్ హాల్‌లో బుధవారం గొల్లపల్లి గ్రామానికి చెందిన అనంతుల స్వరూప పెద్ద జంగయ్య కుమారుడు శివమల్లేష్ శ్వేత కుమార్తె వన్సిక గౌడ్ మొదటి పుట్టిన రోజు వేడుకలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి హాజరై చిరంజీవిని ఆశీర్వదించారు. ఆయన వెంట బీఆర్ఎస్ పార్టీ నాయకులు పందుల జగదీష్ గౌడ్, చాట మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## సఖి కేంద్రం సేవలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలి

–జిల్లా సంక్షేమాధికారి కృష్ణవేణి



చింతపల్లి ప్రభాతవార్త:

సఖి కేంద్రం సేవలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా సంక్షేమాధికారి కృష్ణవేణి అన్నారు. ఐసిడిఎస్ ప్రాజెక్ట్ చింతపల్లి మండల కేంద్రంఓలని కార్యాలయంలో అంగన్వాడీ టీచర్స్‌కు సిడిపిఓ లావణ్య కుమారి ఆధ్వర్యంలో బుధవారం ప్రాజెక్ట్ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా సంక్షేమాధికారి కృష్ణవేణి హాజరై మాట్లాడుతూ.. అంగన్వాడీ సెంటర్ నిర్వహణ గురించి, ప్రతి నెల అంగన్వాడీ సెంటర్‌లో బాల్య వివాహాలు, లింగ వివక్షత, భృ నహత్యలు, భేటీ బచావో, భేటీ పడావో పై అవగాహన కల్పించాలని, పిల్లల పోషణ స్థితి గురించి వివరించారు. మహిళా సాధికారత, భద్రత, స్వావాలంబానపై, లైంగిక వేధింపులు, గృహహింసాకు గురైనా వారికి సఖి కేంద్రంలో అందించే సేవలపై మిషన్ వాత్సల్య సిబ్బందికి వివరించారు. ఈ కార్యక్రమంలో మిషన్ వాత్సల్య సిబ్బంది ఝున్సీ రాణి, నాగమణి, పోషణభియాన్ జిల్లా కోఆర్డినేటర్ సతీష్, సూపర్వైసోర్స్ జ్ఞానేశ్వరి, పద్మ, సుగుణ, వసంత, శశికల, అంజమ్మ, యశోద, విజయలక్ష్మి, కార్యాలయ సిబ్బంది, అంగన్వాడీ టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

## కుర్మేడు గ్రామంలో ఘనంగా శివపార్వతుల పల్లకి సేవ

చింతపల్లి ప్రభాతవార్త:



చింతపల్లి మండలం కుర్మేడు గ్రామంలో ఆంజనేయ స్వామి, శివాలయ దేవాలయంలో కార్తీక మాసం బుధవారం చివరిరోజు కావడంతో సమారాధన సందర్భంగా ఆలయంలో భక్తులు భక్తి శ్రద్ధలతో వేద పండితులచే ప్రత్యేక పూజా కార్యక్రమాలు, అభిషేకలు ఘనంగా నిర్వహించి నైవేద్యం సమర్పించారు. కుర్మేడు పాండురంగని భజన బృందం ఆటపాటలతో భక్తులను పరవశింపజేశారు. అనంతరం శివపార్వత్తులను పల్లకీలో గ్రామాలలోని పురవీధులలో ఊరేగించి, మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. రాటకొండ నరేంద్ర ప్రసాద్, కుంభం శ్రీశైలం, ఉప్పు శ్రీశైలం, అండెకార్ అశోక్, శివస్వాముల బృందం, గురుస్వామి కోటేశ్వర్, ఉప్పు లింగప్ప, ఆలయ కమిటీ చైర్మన్ గౌని సత్తయ్య, వైస్ చైర్మన్ నాదిరి సత్యనారాయణ, పండితులు నరేంద్ర శర్మ, ప్రవీణ్ శర్మ, పాండురంగ భజన బృందం సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన డాన్‌బోస్కో విద్యార్థులు

చండూరు,13డిసెంబర్,(ప్రభాతవార్త:



రాష్ట్ర స్థాయి రైఫిల్ షూటింగ్ పోటీలకు చండూరు మున్సిపాలిటీకి చెందిన డాన్‌బోస్కో కళాశాల విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఫాదర్ బాలశౌరి బుధవారం విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అండర్ 17 విభాగంలో ఫస్ట్‌ఇయర్ చదువుతున్న విద్యార్థులు డి.స్పందన, సంధ్య, అభిలాష్‌లు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్టు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన కోచ్‌లు నాని, అన్విక్‌లనువిద్యార్థులను అభినందించారు. డార్‌బోస్కో అకాడమీ ద్వారా మంచి శిక్షణ పొంది జాతీయ స్థాయి పోటీలలో గెలుపొందాలని కోరారు.

## శాస్త్రోక్తంగా హోమము, ప్రత్యేక పూజా కార్యక్రమాలు

నార్కట్‌పల్లి, డిసెంబర్ 13 ప్రభాతవార్త



నార్కట్‌పల్లి పట్టణ కేంద్రంలోని శ్రీశ్రీ హరిహరపుత్ర అయ్యప్పస్వామి దేవాలయంలో 22వ మహాపడిపూజా కార్యక్రమంలో భాగంగా బుధవారం ఉదయం స్వామి వారి ఆలయ ప్రాంగణంలో హోమము మరియు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గత 22 సంవత్సరాలుగా ఆయ్యప్ప కృపతో, గ్రామస్థుల సహకారంతో స్వామి వారి ఆలయ నిర్వహణ మరియు పడి పూజా కార్యక్రమాలను ఎంతో వైభవంగా నిర్వహిస్తున్నామని, మున్ముందు స్వామి వారి పూజలను ఇదే విధంగా కొనసాగిస్తామని ఆలయ చైర్మన్ బెల్లి వెంకటేశ్వర్లు గురుస్వామి అన్నారు. కార్యక్రమంలో మాజి జడ్‌పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్, గ్రామ సర్పంచ్ దూదిమెట్ల స్రవంతి వెంకటేశ్వర్లు, పసునూరి దయాకర్, కొండల్ రెడ్డి, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి గుర్తింపు సంఘంగా ఐఎన్‌టియుసిని గెలిపించండి

**- ఐఎన్‌టియుసిలో వివిధ యూనియన్ల నుంచి భారీగా చేరికలు**

గోదావరిఖని, ప్రభాతవార్త.



ఈ నెల 27న జరిగే సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో గడియారం గుర్తుపై ఓటు వేసి ఐఎన్‌టియుసిని భారీ మెజారిటీతో గెలిపించాలని ఐఎన్‌టియుసి సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్‌లు నర్సింహా రెడ్డి, ధర్మపురిలు కోరారు. సింగరేణి ఆర్జీ 1 యూనియన్ అధ్యక్షులు సదానందం అధ్యక్షతన జిడికె 2ఎ, ఏరియా వర్క్ షాప్‌లలో బుధవారం గేట్ మీటింగ్ జరిగింది. ఈ సందర్భంగా 2ఎ నుంచి 30 మంది, వర్క్‌షాప్ నుంచి 20 మంది కార్మికులు ఐఎన్‌టియుసిలో చేరగా, వారికి యూనియన్ నాయకులు కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సొంత ఇంటి కల కార్మికులకు నెరవేర్చాలన్న, పెర్క్స్ మీద ఇన్‌కంట్యాక్స్ రద్దు చేయాలన్న, కొత్త బొగ్గు గనులు ప్రారంభించి, నిరుద్యోగ యువతీ, యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్న ఐఎన్‌టియుసితోనే సాధ్యమని, ఈసారి జరిగే ఎన్నికల్లో భారీ 2మెజారిటీతో గెలిపించాలని వారు కోరారు. 2ఎ కార్యదర్శి సదానందం, వర్క్‌షాప్ కార్యదర్శి పర్వేష్‌ఉద్దీన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాల్లో నాయకులు వికాస్ కుమార్ యాదవ్, దేవులపల్లి రాజేందర్, ఆరెపల్లి శ్రీనివాస్, బత్తుల పోచయ్య, మల్లికార్జున్, పోలు మహేష్‌బాబు, అన్వేష్, గుండేటి శ్రీనివాస్, నీరటి సాగర్, జగన్మోహన్, నాగరాజు, ఏదులాపురం శ్రీనివాస్, పోతరవేణి సమ్మయ్య, కొండా శ్రీనివాస్, అల్లావుద్దీన్, రాజయ్య, లక్ష్మారెడ్డి, కుమారస్వామి, నయీం, జనగామ రాజేశం, అశోక్ చక్రవర్తి, ప్రవీణ్, కాసు శ్రీకాంత్, మంతిని మల్లయ్య, తిరుపతి తదితరులున్నారు.

# కాగడా గుర్తుకు ఓటు వేసి బిఎంఎస్‌ను గెలిపించండి

**- బిఎంఎస్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య**

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణి కార్మికుల హక్కుల కోసం, సంస్థ పరిరణకై, కార్మికుల సంక్షేమంకు నిరంతరం పాటు పడుతున్న బిఎంఎస్ అనుబంధ సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్‌ను ఈ నెల 27న జరిగే గుర్తింపు సంఘం ఎన్నికల్లో కాగడా గుర్తుపై ఓటు వేసి గుర్తింపు సంఘంగా గెలిపించాలని యూనియన్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య కార్మికు లను కోరారు. సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని జిడికె సిఎస్‌పి 1 వద్ద బుధవారం జరిగిన గేట్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. తమ సంఘంను గుర్తింపు సంఘాగ గెలిపిస్తే కార్మికుల ఆదాయ పన్ను రియంబర్స్ మెంట్ చేయిస్తామని, కార్మికుల సొంతింటి కల నెరవేరుస్తామని, రాష్ట్ర ప్రభుత్వం నుంచి సింగరేణికి రావాల్సిన బకాయిలు ఇప్పిస్తామని, నూతన బొగ్గు గనులతో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు సింగరేణిలో కల్పిస్తామని, కాంట్రాక్టు కార్మికులకు హైప పవర్ వేతనాలు అమలు చేస్తామని, కార్మికుల మారు పేర్ల మార్పిడి సమస్యను పరిష్కరి స్తామని అన్నారు. కార్యక్రమంలో నాయకులు మాదాసు రవీందర్, ఆకుల హరిణ్, సాయవేణి సతీష్, పల్లె రవీందర్, పెంచాల వెంకటస్వామి, తాట్ల లక్ష్మయ్య, యాదగిరి నరేష్, రాపోలు వజ్రవేణు, సంగాని సాంబయ్య, కృష్ణమూర్తి తదితరులున్నారు.

# బిరుదు నివాసంలో విజ్జన్న ఆత్మీయ సమ్మేళనం

సుల్తానాబాద్, ప్రభాతవార్త.



పెద్దపల్లి ఎమ్మెల్యేగా గెలుపొందిన టిపిసిసి ఉపాధ్యక్షుడు చింతకుంట విజయ రమణా రావు బుధవారం సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని మాజీ ఎమ్మెల్యే బిరుదు రాజమల్లు, మాజీ సర్పంచ్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా సర్పంచ్‌ల ఫోరం మాజీ జిల్లా అధ్యక్షులు అంతటి అన్నయ్య గౌడ్, స్వర్ణకారుల సంఘం అధ్యక్షుడు, సీనియర్ జర్నలిస్టు కందుకూరి ప్రకాష్ నివాసాల్లో ఎమ్మెల్యే విజన్న ముఖ్య అతిథిగా హాజరై పాల్గొనగా, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, విజ్జన్న అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విజ్జన్నను ఘనంగా సన్మానించారు. అనంతరం మాట్లాడుతూ నా గెలుపునకు కృషి చేసిన ప్రతీ నాయకుడు, కార్యకర్తకు అండగా ఉంటానని, నియోజక వర్గ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని, ఏ సమయంలోనైనా తనకు నేరుగా ఫోన్ చేసి తమ సమస్యలను చెప్పుకోవచ్చుని, ఆ విధంగా తాను కూడా ప్రజలకు సేవలు అందిస్తానని ఎమ్మెల్యే విజ్జన్న నియోజక వర్గ ప్రజలకు సూచించారు. పట్టణంలో ఎమ్మెల్యే విజ్జన్నను కలిసేందుకు పట్టణానికి చెందిన ముఖ్య నాయకులు, వ్యాపారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, స్వచ్ఛంద సంస్థ సభ్యులు, వివిధ డిపార్ట్‌మెంట్‌లకు చెందిన అధికారులు పెద్ద ఎత్తున పాల్గొని విజ్జన్నను ఘనంగా సన్మానించారు.

# మానస ఎక్సైన్స్‌లో సైన్స్ ఫెయిర్ మేనియా

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :





జిల్లా కేంద్రంలోని మానస ఎక్సైన్స్‌లో బుధవారం రోజున 6,7,8వ తరగ తులకు చెందిన విద్యా ర్థులచే దాదాపు 505 రకాల ఎగ్జిబి ట్స్‌చే ఘనంగా సైన్స్ ఫ్యూజన్ ఫిస్టా డిసెంబర్ 2023 పేరుతో నిర్వహిం చడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి జి.గాయత్రి, ఎన్‌సిఎస్‌ఈ అకాడమిక్ కో ఆర్డినేటర్ ఎం.రాజశేఖర్ పాల్గొని ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి ప్రదర్శనలు నిర్వహించడం వలన విద్యార్థులలో దాగివున్న అంతర్గత సృజనాత్మకతను, హేతుబద్ధ ఆలోచనలను వెలికి తీయడానికి ఎంతగానో ఉపయోగపడుతాయని అలాగే దైనందిన జీవితంలో విజ్ఞాన శాస్త్రంకు గల ప్రాముఖ్యతను తెలుసుకుంటారు అని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో విద్యార్థులచే సూక్ష్మనీటి పారుదల, మానవ పరిణామం, ఆయుర్వేద ప్రాముఖ్యత, సూర్య చంద్ర గ్రహణాలు అపోహలు, నిజాలు, కాలాలు వాటి ప్రాముఖ్యత, పాస్కల్స్ సూత్రం దాని అనువర్తనాలు, న్యూటన్ సూత్రం యొక్క ఉపయోగాలు మొదలగు వాటిపై తయారు చేయబడి ప్రదర్శించిన కృత్యాలు అతిథులను ఎంతగానో ఆకర్షించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ రజితరావు, డైరెక్టర్లు శ్రీధర్ రావు, హరిచరణ్‌రావు, మౌనికరావు, సుమన్‌రావు, ఉపాద్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థులు ,వారి తల్లిదండ్రులు పాల్గొనడం అలాగే తల్లిదండ్రులచే ఓటింగ్ నిర్వహించి ఉత్తమ ఎగ్జిబిట్స్‌ని ఎంపిక చేసి బహుమతులను ప్రధానం చేయడం జరిగింది.

# వ్యవసాయ కూలీల ఆటో బోల్తా: అరుగురికి గాయాలు: ఒకరి పరిస్థితి విషమం

*మిర్యాలగూడ క్రైం,డిసెంబర్ 13 ప్రభాతవార్త*



మిర్యాలగూడ మండలం గూడూరు సమీపంలో అద్దంకి-నార్కట్‌పల్లి రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో అరుగురు తీవ్రంగా గాయపడిన ఘటన చోటు చేసుకుంది. దామరచర్ల మండలం జైత్రంతండాకు చెందిన 10మంది వ్యవసాయ కూలీలు నాట్లు వేసేందుకు జిల్లా కేంద్రం సమీపంలో పొలాలకు వెళ్లి తిరిగి వస్తుండగా గూడూరు సమీపంలో వేగంగా వెళ్తున్న వాహనం డివైడర్‌ను ఢీకొని పల్టీ కొట్టడంతో అందులో ప్రయాణిస్తున్న సాయి, శాంతి, సివూరి, కాంతి, సైది, అరుణలు గాయాల పాలయ్యారు. వారిని హుటాహుటిన మిర్యాలగూడ ఏరియా అసుపత్రికి తరలించారు. వారిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన చికిత్స కోసం హైద్రాబాద్ నిమ్స్ అసుపత్రికి తరలించారు.

**పలువురు పరామర్శ:** ప్రమాదంపై సమాచారం అందుకున్న మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు మిర్యాలగూడ ఏరియా అసుపత్రికి చేరుకొని బాధితులను పరామర్శించారు. వారికి మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను కోరారు. అదే విధంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ధీరావత్ స్కైలాబ్‌నాయక్ బాధితులను పరామర్శించి, మెరుగైన చికిత్స అందించాలంటూ ఏరియా అసుపత్రి సూపరింటెండెంట్ శ్రీనివాస్‌సమరధ్, డ్యూటి డాక్టర్లను కోరారు.





# దేవరకొండ పట్టణంలో ఆటో కార్మికుల ధర్నా

..గిరాకీ లేక ఆర్థికంగా ఇబ్బందులు

*దేవరకొండ,13డిసెంబర్,ప్రభాతవార్త:*




ఆటో కార్మికులపై రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరి ప్రదర్శిస్తుందంటూ బుధవారం దేవరకొండ నియోజకవర్గం ఆటో కార్మికుల సంఘం ఆధ్వర్యంలో పట్టణంలో ఆటోలతో ర్యాలీ నిర్వహించి, కోదాడ జడ్చర్ల జాతీయ రహదారి స్థానిక బస్టాండ్ వద్ద ధర్నా చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో మహాలక్ష్మి పథకం రావడంతో మహిళలు ఆటోలు ఎక్కడం లేదని డ్రైవర్లు ఆంధోళన వ్యక్తం చేశారు. రెండు రోజులుగా గిరాకీలు పడిపోయాయని , తమ బతుకులు రోడ్డున పడుతున్నాయని ఆవేధన వ్యక్తం చెందారు. కాంగ్రెస్ ప్రభుత్వం మొండి వైఖరితో ఆటో కార్మికుల పొట్ట కొడుతుందని, బ్యాంకులు , ఫైనాన్స్‌లలో రుణాలు తెచ్చుకుని ఆటో నడుపుకుంటూ జీవనంసాగిస్తున్నామని, రుణాలు కట్టడానికి డబ్బులు లేక ఆర్థికంగా కుంగిపోతున్నామని తెలిపారు. ఇలాగే కొనసాగితే రానున్న రోజుల్లో ఆటో డ్రైవర్ల పరిస్థితి దుర్భరంగా మారుతుందని అన్నారు. ఆదాయం లేకపోవడంతో మా కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని ఆవేధన వ్యక్తం చేశారు. తమను ఆదుకునే మార్గాలపై ప్రభుత్వం దృష్టి పెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ నియోజకవర్గం ఆటో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

# పైపులో చెత్త పేరుకుపోవడంతో నిలిచిన మురికి నీరు

**-ఇబ్బందులు పడుతున్న పరిసర ప్రాంత ప్రజలు**

ధర్మపురి,ప్రభాతవార్త :



ధర్మపురి మండలకేంద్రంలోని చింతామణి చెరువు చుట్టూ గతంలో మురికి కాలువ నిర్మించగా, వాకింగ్ ట్రాక్‌కింద ఏర్పాటు చేసిన అండర్ గ్రౌండ్ పైపులో చెత్త పేరుకుపోవడంతో మురికి నీరు అంతా కాలువలలోనే నిలిచిపోయింది. దాంతో పరిసర ప్రాంత ప్రజలు మురుగు వాసనతో ఇబ్బందులు పడుతున్నారు. చింతామణి చెరువు చుట్టూ వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయగా, లైబ్రరీ వెనుక వైపున ఉన్న స్థలంలో ట్రాక్ కింది నుండి మురికి కాలువను కలుపుతూ పైప్ లైన్ ఏర్పాటు చేశారు. కాగా కొన్ని నెలల నుండి మురికి కాలువ ద్వారా వచ్చే చెత్తా చెదారం పైప్‌లో పేరుకుపోవడంతో పైప్‌లైన్ మూసుకుపోయి మురికి నీరు కాలువలోనే నిలిచిపోయింది. కొన్ని నెలల నుండి మురికి కాలువలో చెత్త నిలిచిపోవడంతో వర్షాలు కురిసిన సమయంలో మురికి కాలువ నిండిపోయి, మురుగునీరు ఎస్టీ వసతి గృహం వైపు వరకు వచ్చాయి. మురికి కాల్వలో ఉన్న చెత్తను వాకింగ్ ట్రాక్ పక్కనే పడేయడంతో సాయంత్రం వేళలో స్థానికులు చింతామణి చెరువు చుట్టూ వాకింగ్ చేస్తుండగా, చెత్త నుండి వచ్చే దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నారు. అలాగే ప్రతిరోజు విద్యార్థులు లైబ్రరీకి వెళ్తుండగా మురికి కాలువ నుండి వచ్చే దుర్వాసనతో అసౌకర్యానికి గురవుతున్నారు. దోమల తీవ్రత సైతం ఎక్కువగా ఉండడంతో జ్వరాల బారిన పడాల్సి వస్తుందని ట్రాక్‌పై వాకింగ్ చేసే వారు ఆందోళన చెందుతున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, స్పందించి పైపులో పేరుకుపోయిన చెత్తను తొలగించి సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

# మున్సిపల్ అధికారులపై ఫిర్యాదు చేసిన ఫలితం శూన్యం

**జగిత్యాల కలెక్టర్‌కు 35వ వార్డు కౌన్సిలర్ అనుమల జయశ్రీ ఫిర్యాదు**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల మున్సిపాలిటీలో అధికారుల పని తీరును గురించి కలెక్టర్‌కు ఎన్నిమార్లు పిర్యాదు చేసిన మార్పు రావడం లేదని జగిత్యాల మున్సిపల్ 35వ వార్డు కౌన్సిలర్ అనుమల జయశ్రీ పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా తీసుకొని ప్రజల వద్దకు పాలన అనే ఉద్దేశ్యంతో 33 జిల్లాలను ఏర్పాటు చేసే మున్సిపల్‌కు సంబంధించిన సమస్యలు తొందరగా పరిష్కారం చేయాలని చట్టాన్ని సవరించి జిల్లా కలెక్టర్లకు పూర్తి బాధ్యతలను ఇస్తూ స్థానిక సంస్థలకు ప్రత్యేకంగా అదనపు కలెక్టర్‌లకు ఇవ్వడం జరిగింది. కాని ఒక మున్సిపల్ కౌన్సిలర్ మున్సిపల్‌లో జరుగుతున్న అవినీతి అక్రమాలపై అనునిత్యం ధరఖాస్తులు ఇస్తున్న ఒక్క దానికి సమాచారం ఇవ్వలేదని, అధికారులపైన ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని అన్నారు. సిసి కెమెరాలు కనెక్షన్ సరిగ్గా లేవని, సానిటేషన్, టౌన్ ప్లానింగ్, తదితర వాటిలో అవినీతి జరుగుతుందని, సానిటేషన్ విభాగంలో మళ్ల తిరిగి డీజిల్‌లో అక్రమాలు, సానిటేషన్, ఔట్ సోర్సింగ్ సిబ్బంది జీతాలలో అక్రమాలు జరుగుతున్నాయని, దీనిపైన కూడ పూర్తిస్థాయి విచారణ జరిపితే వాస్తవాలు బయటకు వస్తాయన్నారు. ప్రజలు చెల్లించే పన్నులతో నడుస్తున్న మున్సిపాలిటీ ప్రజల సమస్యలపైన స్పందించక వారి మౌలిక వసతుల కల్పనలో ఫెయిల్ అయినా కమీషనర్, ఆఫీస్‌కు రాకుండా ఇంటి వద్ద ఉండి జీతాలు తీసుకుంటున్న అధికారులు వీరందరిపై పూర్తిస్థాయి విచారణ జరిపి వెనువెంటనే వీరందరినీ తప్పుచేసిన అధికారులను సిడిఎంఎకు సరెండర్ చేసి కొత్త అధికారులను నియామకం అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని జగిత్యాల పట్టణ ప్రజలు అందరు కోరుకుంటున్నారన్నారు. జనవరి 2020 నుండి మొన్నటి వరకు మీకు ఇచ్చిన ధరఖాస్తుల పైన నాకు సమాచారాన్ని, తీసుకున్న చర్యలపైన లిఖిత పూర్వకంగా సమాచారాన్ని ఇవ్వగలరని కలెక్టర్‌కు ఇచ్చిన వినతిలో పేర్కొన్నారు.

# సిఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

కొడిమ్యాల,ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటైన సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఆర్టీసి ఆర్డినరీ, ఎక్స్ప్రెజ్ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం సౌకర్యం కల్పించడం పట్ల కొడిమ్యాల మండలంలోని వివిధ గ్రామాల మహిళా సంఘాల ఉద్యోగులు, సభ్యులు బుధవారం స్థానిక సెర్ప్ కార్యాలయ ఆవరణలో సిఎం రేవంత్‌రెడ్డికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మహిళలకు ఆర్టీసి బస్సునందు ఆర్టీనరీ, ఎక్స్ప్రెజ్‌లలో ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం పట్ల తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఉచిత బస్సు సౌకర్యం వలన డబ్బులు ఆదా అవుతాయని ఆర్టీసి బస్సులో ప్రయాణించడం ద్వారా భద్రత ఉంటుందని



తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి మహిళా సంఘాల ఉద్యోగులు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రాజెక్టు మేనేజర్ విజయభారతి, సెర్ప్ సిసిలు పద్మ, స్వరూప, అకౌంటెంట్ సుకణ్య ఆపరేటర్ మాధవి, మండల సమైఖ్య అధ్యక్షురాలు గౌతమి, మండలంలోని వివిధ గ్రామ సంఘాల వివోఏలు పాల్గొన్నారు.

# వైభవంగా ప్రారంభమైన శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రతిష్ట మహోత్సవాలు

కొడిమ్యాల,ప్రభాతవార్త :



కొడిమ్యాల మండల కేంద్రంలో నూతనంగా నిర్మాణం పూర్తి చేసుకున్న శ్రీ లక్ష్మి వెంకటేశ్వరస్వామి ఆలయ పునప్రతిష్టాపన మహోత్సవాలు బుధవారం ఘనంగా ప్రారం భించడం జరిగింది. విస్వక్సే నవిధివాసు దేవపుణ్యహావాచనవిధి, ఋత్విగ్వరణం, దీక్షస్వీకారం, మహాదీప స్థాపన, మృత్సంగ్రహణం, అంకురరోపనం, అగ్నిమధనం, అగ్నిప్రతిష్ట, అగ్నిముఖం, క్షేత్రపాలకమంట పారాధన, మూర్తి కుంభ స్థాపన అనంతరం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. జగన్నాథం విష్ణు వర్ధనా చార్యులు బృందం, ఆలయ అర్చకులు నాగరాజు, రమేష్ ఆధ్వర్యంలో నిర్వ హించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు, మహిళలు, నిర్మాణ కమిటీ, సభ్యులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# కూచిపూడి నాట్య కళా రంగంలో విశిష్ట నాట్య కళారత్న జాతీయ పురస్కారం అందుకున్న బొమ్మకంటి అంజన


జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :

తెలుగు వెలుగు సాహితి వేదిక జాతీయ స్వచ్ఛంద సేవా సంస్థ, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, ఒరిస్సా, కర్ణాటక రాష్ట్రాలకు సంబంధించిన జాతీయ పురస్కారాలు విజయవాడలోని బాలోత్సవ్ భవన్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా రాయికల్ మండలం రామాజీపేట్ గ్రామానికి చెందిన బొమ్మకంటి అంజన కూచిపూడి నాట్యకళ రంగంలో విశిష్ట నాణ్యకళా రత్న జాతీయ గౌరవ పురస్కారం అందుకుంది. ఈ కార్యక్రమంలో తమ్మనపల్లి పూర్ణచంద్రచార్యులు రాష్ట్ర అధ్యక్షులు తెలంగాణ శాఖ తెలుగు వెలుగు సాహితి వేదిక పాలోజు రాజకుమార్ చైర్మన్ తెలుగు వెలుగు సాహితి వేదిక కటకం రాజేంద్రప్రసాద్, న్యాయ సలహాదారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బొమ్మకంటి అంజనకు కళారత్న జాతీయ పురస్కారం రావడం పట్ల పలువురు ప్రముఖులు, గ్రామ ప్రజలు, కళాకారులు అభినందనలు తెలిపారు.



# ప్రచురణ ధృవీకరణ పత్రం అందుకున్న అట్ల శ్రీనివాస్‌రెడ్డి

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :




జర్నల్ ప్రచురణల అంతర్జాతీయ ప్రమాణం గల ఇంటర్నేషనల్ స్టాండర్డ్ సీరియల్ సంఖ్య 2583-1895 ఉన్న కెరీర్ పాయింట్ ఇంటర్నేషనల్ జర్నల్ ఆఫ్ రీసెర్చ్ జూలై-సెప్టెంబర్ 2023 సంపుటి 3 సంచిక 2లో అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. భూపతి రజనీదేవి పర్యవేక్షణలో జిల్లాకు చెందిన అట్ల శ్రీనివాస్‌రెడ్డి పరిశోధన పత్రం ద రోల్ ఆఫ్ మూవీ ఇన్ రిఫ్లెక్షన్ ఆఫ్ మిర్రర్ ఆఫ్ పాలిటిక్స్ ప్రచురించబడిందని కెరీర్ పాయింట్ యూనివర్సిటి ఛాన్సలర్ ప్రమోద్ మహేశ్వరి, ఎడిటర్ ఇన్ ఛీఫ్ డా. ఆబిడ్ హుస్సేన్, ఎగ్జిక్యూటివ్ ఎడిటర్ డా. అమిత్‌శర్మ, ప్రచురణ ధృవీకరణ పత్రంను అట్ల శ్రీనివాస్‌రెడ్డికి అందజేశారు. పరిశోధన రంగంలో తమకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న వివిధ దేశాలకు చెందిన పరిశోధకులు సమర్పించిన పలు అంశాలను ఈ అంతర్జాతీయ జర్నల్ ప్రచురించింది. ఈ సందర్భంగా అట్ల శ్రీనివాస్‌రెడ్డిని పలువురు రిసెర్చ్ స్కాలర్‌లు అభినందించారు. ఈ పరిశోధన పత్రం లింక్ యందు కెరీర్ పాయింట్ ఇంటర్నేషనల్ జర్నల్ ఆఫ్ రీసెర్చ్ అందుబాటు ఉంచినట్లు అట్ల శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు.

# ఎఐటియుసిలో చేరిన టిబిజికెఎస్ ముఖ్య నేత

గోదావరిఖని, ప్రభాతవార్త.




టిబిజికెఎస్ ముఖ్య నాయ కునిగా కొనసాగిన ఎడవెల్లి రాజిరెడ్డి ఎఐటియుసిలో చేరారు. ఎంఒ సిపిలో టిబిజి కెఎస్‌కు ఇన్‌ఛార్జి ఫిట్ సెక్రటరీగా వ్యవహ రించిన రాజిరెడ్డి అనం తరం ఓపెన్ కాస్ట్ ప్రాజెక్ట్‌లో గుర్తింపు కార్మిక సంఘం టిబిజికెఎస్‌కు అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీగా కొనసాగుతున్నాడు. బుధవారం నాడు తన 40 మంది అనుచరులతో ఎఐటియుసి అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య సమక్షంలో ఆయన ఎఐటియుసిలో చేరారు. ఈ కార్య క్రమంలో నాయ కులు మడ్డి ఎల్లయ్య, ఆరెల్లి పోశం, మాదన మహేష్ తదితరులున్నారు.

# ఆటో కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలి

## – ఆటోలతో భారీ ర్యాలీ

ముస్తాబాద్, ప్రభాతవార్త.

మండల కేంద్రంలో ఆటో కార్మికులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలంటూ మండల కేంద్రంలో బుధవారం ఆటోలతో భారీ ర్యాలీ నిర్వహించి నిరసన తెలిపారు. స్థానిక పెద్దమ్మ ఆలయం నుంచి మండల పరిషత్ కార్యాలయం వరకు, అక్కడి నుంచి తహశీల్దార్ కార్యాలయం వరకు ఆటోలతో శాంతియుత ర్యాలీ చేపట్టారు. అనంతరం ఎండిపిఓ నీర్ల రమాదేవి, తహశీల్దార్ గణేష్‌లకు వినతి పత్రం అందించి, ప్రభుత్వ దృష్టికి తీసుకు వెళ్లాలని కోరారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం ప్రవేశ పెట్టడం, మహిళల పట్ల ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి ధన్యవాదాలని పేర్కొన్నారు. కానీ రాష్ట్ర వ్యాప్తంగా ఆటో వృత్తిపైనే ఆధారపడి జీవిస్తున్న 10 లక్షల మంది ఆటో కార్మికుల కుటుంబాలు రోడ్డున పడే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలో 300 కుటుంబాలు ఆటో వృత్తిపైనే ఆధారపడి జీవిస్తున్నామని, మహాలక్ష్మి పథకం అమలు కాక ముందు రోజుకు 500 రూపాయల ఆదాయంతో ఇంటికి వెళ్లామని పేర్కొన్నారు. కానీ ఇప్పుడు 100, 50 రూపాయలతో ఇంటికి వెళ్తున్నామని చెప్పారు. తక్కువ ఆదాయంతో అప్పులు, ఫైనాన్స్ ఎలా తీర్చాలో కుటుంబాలను ఎలా పోషించుకోవాలని అర్థం కాని పరిస్థితి వచ్చిందని అన్నారు. కనీసం



కుటుంబానికి రెండు పూటలా భోజనం కూడా పెట్టలేని దుస్థితి ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి కోల్పోతున్న ఆటో డ్రైవర్లను వారి కుటుంబాలను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని, లేని పక్షంలో రోడ్డున పడే ప్రమాదం ఉందని వెల్లడించారు. ప్రతి నెల కార్మికులకు జీవన భృతిగా 10వేలు ఇవ్వాలని, ఆటో డ్రైవర్లకు 5లక్షల వరకు జీవిత భీమా కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని యెడల రాష్ట్రంలో ఆటో యూనియన్ పెద్ద ఎత్తున ధర్నా, రాస్తారోకోలు చేపడుతామని హెచ్చరించారు. ఈ క్యాక్రమంలో మండల ఆటో కార్మికులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన మనోహర్ రెడ్డి

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో ఇటీవల మరణించిన మాజీ ఉప సర్పంచ్ కొండ బాలకృష్ణ గౌడ్, గడ్డం ముకుంద రెడ్డిలు గుండెపోటుతో మరణించగా, బాధిత కుటుంబాలను మంగళవారం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి పరామర్శించారు. బాధిత కుటుంబాలను ఓదార్చి సానుభూతి తెలిపారు. మనోహర్ రెడ్డి వెంట సర్పంచ్ న్యాత విజయ జార్జ్, ఉప సర్పంచ్ కాసారపు గంగాధర్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొండ లక్ష్మణ్ గౌడ్, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బింగి స్వామి, నాయకులు గంగ నర్సయ్య, ఉపేందర్ రెడ్డి, బాలరాజు, గణేష్, రవి, చింతలపల్లి మునీందర్ రెడ్డి, దేవయ్య, ప్రవీణ్ తదితరులున్నారు.

# సిరిసిల్ల సెస్ చైర్మన్ పరామర్శ

ముస్తాబాద్, ప్రభాతవార్త.

టియుడబ్ల్యూజె జిల్లా ఉపాధ్యక్షుడు రాసమడుగు వెంకటేశ్వర్ రావు, బిఆర్ఎస్ మాజీ పట్టణ అధ్యక్షుడు సంతోష్ రావును సిరిసిల్ల సెస్ చైర్మన్ చిక్కాల రామారావు బుధవారం మండల కేంద్రంలో పరామర్శించారు. వెంకటేశ్వర్ రావు, సంతోష్ రావుల తండ్రి కిషన్ రావు గత వారం రోజుల క్రితం గుండెపోటుతో మృతి చెందాడు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, మృతికి గల కారణాలను తెలుసుకున్నారు. వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. సెస్‌లో 30 ఏళ్ల పని చేసిన కిషన్ రావు ఎన్నో సేవలు అందించారని గుర్తు చేశారు. అంకిత భావంతో విధి నిర్వహణ నిర్వహిస్తూ గ్రామీణ ప్రజల మన్ననలు పొందారని అన్నారు. గతంలో తాను సెస్ చైర్మన్‌గా పని చేస్తున్న సమయంలో సమస్యలను ఎప్పటికప్పుడు తమ



దృష్టికి తీసుకు వచ్చి సత్వర పరిష్కారం కోసం పని చేస్తూ ఉండేవాడని రామారావు వెల్లడించారు. ఆయన వెంట ముస్తాబాద్ సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, మాజీ సెస్ డైరెక్టర్ ఏనుగు విజయ రమణా రావు, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బొంపల్లి సురేందర్ రావు, మిరియాల్‌కార్ శ్రీనివాస్, నాయకులున్నారు.

# నిరుపేద కుటుంబాలకు బ్లాంకెట్స్ పంపిణీ

ముస్తాబాద్, ప్రభాతవార్త.



మండలంలోని చిప్పలపల్లిలో నిరుపేద కుటుంబాలకు చిట్నేని మాధవి వెంకటేశ్వర రావు ట్రస్ట్ ద్వారా బుధవారం బ్లాంకెట్లను వితరణ చేశారు. ట్రస్ట్ చైర్మన్ విద్యా సాగర్ 20 మంది కుటుంబాలకు బ్లాంకెట్స్ అందజేయగా, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొమ్మెట రాజమల్లు ఆ బ్లాకెంట్లను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో కూడా గ్రామంలో నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించడంతోపాటు నిరుపేద యువతీ వివాహాలకు పుస్తె, మట్టెలు, నిత్యవసర సరుకులు, చీరలు పంపిణీ చేస్తూ ట్రస్ట్ అండగా నిలుస్తుందని వెల్లడించారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ గాడిచెర్ల దేవయ్య, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కంచర్ల రాజలింగం గౌడ్, చందన రాజయ్య, నర్సయ్య, అంజయ్య, కొమ్మటి శ్రీనివాస్, జెల్ల కిషన్, అమర్, స్వామి, మద్దికుంట పోచయ్య, దేవయ్య తదితరులున్నారు. ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. ఆయన వెంట వార్డు సభ్యులు తదితరులున్నారు.

# మంత్రి పొన్నంను కలిసిన కాంగ్రెస్ నాయకులు

చందుర్తి, ప్రభాతవార్త.



రాష్ట్ర బిసి సంక్షేమ, రవాణా శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టి మొదటిసారిగా కరీంనగర్ జిల్లా కేంద్రానికి విచ్చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్‌ను మంగళవారం చందుర్తి జడ్పిటిసి నాగం కుమార్, వేములవాడ నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధర్మపురి శ్రీనివాస్, నాయకులు ఇందూరి మధు, దూది శ్రీనివాస్ రెడ్డి, సంతపురి బాలు, మల్యాల రాజశేఖర్, సంకోజీ హరీష్, దారం బాల్ రెడ్డిలు కలిసి శాలువాతో సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు.

# రాజు కుటుంబానికి రూ.15వేల ఆర్థిక సాయం అందజేసిన సంజయ్

**మల్లాపూర్ - ప్రభాతవార్త :**మల్లాపూర్ మండల కేంద్రానికి చెందిన గొట్టిపడత రాజు ఉపాధి నిమిత్తం గల్ఫ్ దేశం సౌదీ అరేబియాకు వెళ్ళగా అక్కడ ఆనారోగ్యం బారిన పడి ఇండియాకు రావడానికి ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకున్న కనికరపు సంజయ్ రూ.10వేలు అలాగే వెంపల్లి గ్రామానికి చెందిన మాచర్ల ప్రభాకర్ రూ.5వేలను ఆర్థిక సాయంగా సంజయ్ తల్లి కనికరపు గంగు–గణేష్ చేతులమీదుగా బుధవారం రాజు కుటుంబానికి అందజేశారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ యువత, పెద్దలు దుబారాగా ఎంతో డబ్బులు ఖర్చు చేస్తున్నారాని అలా కాకుండా మీ వంతు సాయంగా బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందించాలని కోరారు. అనంతరం పెరుమాండ్ల రాజేంధర్ రూ.1000, రాజేంధర్ రూ.1000, అలాల పరంధాం రూ.1000లను ఆర్థిక సాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో రాజేంధర్, సత్యం, బండి లింగస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ పనులు కెసిఆర్‌తోనే సాధ్యం

## –ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :




మిషన్ భగీరథ లాంటి పెద్ద పెద్ద ప్రాజెక్టులు కెసిఆర్‌తోనే సుసాధ్యమవుతాయని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ తెలిపారు. మండలంలోని డబ్బా గ్రామ శివారులోని మిషన్ భగీరథ వాటర్ ప్లాంట్‌ను ఎమ్మెల్యే బుధవారం సందర్శించి వాటర్ గ్రిడ్ ఆధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అంతకుముందు వాటర్ గ్రిడ్ ద్వారా ఎక్కడెక్కడికి వాటర్ సరఫరా జరుగుతుందని అధికారులను అడిగి తెలుసుకున్నారు. వాటర్ గ్రిడ్ ప్లాంట్‌ను ఆయన పరిశీలించారు. ఈ మేరకు ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వంలో ప్రతి ఇంటికి నీరు వచ్చేలా కృషి చేశారాని తెలిపారు. గ్రామల్లో ఏర్పడుతున్న చిన్న చన్ని సమస్యలను పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా ఆధికారులు ఎమ్మెల్యేను శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కంఠం భారతి రమేష్, వైస్ ఎంపిపి నోముల లక్ష్మారెడ్డి, సర్పంచ్ లింగంపల్లి గంగాధర్, నాయకులు నేమూరి సత్యనారాయణ, కంఠం రమేష్, మాజీ సర్పంచ్ పుప్పాల నర్సయ్య, దేశెట్టి జీవన్, ఆరెళ్ళ రాజగౌడ్, మిషన్ భగీరథ అధికారులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నాయకుడి మృతి

## –నివాళులర్పించిన ఎమ్మెల్యే

**మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :**మెట్‌పల్లి పట్టణ బిఆర్ఎస్ నాయకుడు బర్ల కొండయ్య బుధవారం ఆనారోగ్యంతో మృతి చెందాడు. కాగా బర్ల కొండయ్య మృతదేహాన్ని ఎమ్మెల్యే కలకుంట్ల సంజయ్ సందర్శించి పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. అలాగే జగిత్యాల జిల్లా బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ బర్ల కొండయ్య మృతి పట్ల తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.



# పేద ప్రజలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

*కోదాడ రూరల్, డిసెంబర్ 13 ప్రభాతవార్త*

మండల పరిధిలోని గుడిబండ గ్రామంలో పేద ప్రజలకు ఇళ్ల నిర్మాణానికి స్థలాలు ఇవ్వాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తూమాటి వరప్రసాద్‌రెడ్డి కోరారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గుడిబండ రెవిన్యూలో 2013లో ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకు ఇండ్ల పట్టాలిచ్చేందుకు సర్వే నెంబర్ 429లో 6:30 ఎకరాలు, సర్వే నెంబర్ 120లో నాలుగున్న ఎకరాలు గుర్తించి గెజిట్ జారీ చేయడం జరిగిందన్నారు. 2014లో టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో డబల్ బెడ్‌రూమ్ ఇళ్లను నిరి ్మస్తామని చెప్పడ ంతో ఆ స్థల పట్టాల విషయం మరుగున పడిందన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల విషయంలో విఫలమైందన్నారు. 2013లో గుర్తించిన సర్వే నెంబర్ 120లోని 4:30 ఎకరాల్లో రెండున్నర ఎకరాలు పల్లె ప్రకృతి ఉద్యానవనం, క్రీడా ప్రాంగణాలకు టిఆర్ఎస్ ప్రభుత్వం వినియోగించిందన్నారు. సర్వే నెంబర్ 429లో ఉన్న ఆరున్నర ఎకరాల్లో ఐదెకరాలు అనంతగిరి మండలానికి మంజూరైన గురుకుల పాఠశాల నిర్మాణానికి ఎంపిపి ప్రయత్నించడంతో తాము కోర్టుకు వెళ్లి అడ్డుకున్నామన్నారు. గురుకుల



పాఠశాల కూడా అవసరమైనందున అడ్లూరు గ్రామంలో ఉన్న పాఠశాలను వినియోగి ంచుకోవచ్చన్నారు. రెండు సర్వే నెంబర్లలో మిగిలిన 8:30 ఎకరాల భూమిని గ్రామంలోని పేద ప్రజలకు పంచాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

# తపాలా ఉద్యోగులపై నిర్లక్ష్యం తగదు

*కోదాడ రూరల్, డిసెంబర్ 13 ప్రభాతవార్త*



గ్రామీణ డాక్ సేవక్ ఉద్యోగులపై కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం తగదని ఆలిండియా గ్రామీణ బ్యాంకు యూనియన్ సూర్యాపేట డివిజన్ కార్యదర్శి నాగరాజు అన్నారు. దేశవ్యాప్త పిలుపులో భాగంగా కోదాడలో గ్రామీణ తపాలా ఉద్యోగులు నిరవధిక సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు శ్రీకాంత్ మాట్లాడుతూ కమలేష్ చంద్ర కమిటీ చేసిన 11 సిఫార్సులను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. 8 గంటల పనితో పాటు పెన్షన్ ప్రయోజనాలు అమలు చేయాలని కోరారు. పెయిడ్ లీవ్‌కు 180 రోజుల వరకు దాచుకుని నగదుగా మార్చుకునే సౌకర్యం కల్పించాలన్నారు. టార్గెట్ రూపంలో జీడీఎస్ ఉద్యోగులపై అన్ని రకాల వేధింపులను ఆపివేయాలని డిమాండ్ చేశారు. కమీషన్ పద్ధతి రద్దు చేసి జీడీఎస్‌లు చేసే ప్రతి పనిని వర్ క్లోడ్‌కి తీసుకోవాలని కోరారు. తమ డిమాండ్లు అమలు చేసే వరకు సమ్మె విరమించేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐజిడిఎస్‌యు, ఎన్ఎఫ్‌పిఇ, ఎన్‌పివో యూనియన్ నాయకులు నాగరాజు, శ్రీకాంత్, పుల్లయ్య, మల్లయ్య, దివ్య, శ్రీను, సైదులు, మమత, గోపి, నజీర్, వెంకట్, అదే విధంగా గుడిబండ, మునగాల, కోదాడ, మేళ్లచెరువు, గరిడేపల్లి, నడిగూడెం, హుజూర్‌నగర్ జీడీఎస్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# చిరుధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం

*నడిగూడెం, డిసెంబర్ 13 ప్రభాతవార్త*

నిత్యం తీసుకునే ఆహారంలో చిరుధాన్యాలను ఆహారంగా తీసుకుంటే సంపూర్ణ ఆరోగ్యంగా ఉండవచ్చని సిరి ఫౌండేషన్ చైర్మన్ మొలుగూరి గోపి అన్నారు. మండలంలోని వల్లాపురం గ్రామంలో బుధవారం చిరుధాన్యాలపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. రాగులు, కొర్రలు, అండు కొర్రలు, సామలు, అరికలు, జొన్నలు తదితర పంటల సాగులో యాజమాన్య పద్ధతులు, రసాయన రైతాంగం చేయాలని వివరించారు. ప్రస్తుతం ప్రతి ఒక్కరు తీసుకునే రసాయనిక భోజనంతో పలు రకాల జబ్బులు సోకుతున్నాయన్నారు. చిరుధాన్యాలను ఆహారంగా తీసుకుంటే ఆరోగ్యంగా ఉండవచ్చన్నారు. భవిష్యత్ తరాల వారు ఆరోగ్యంగా ఉండాలంటే ఇప్పటి నుండే చిరుధాన్యాలు సాగు చేయాలని, ఆహారంగా తీసుకోవాలన్నారు. 2023 సంవత్సరాన్ని ఐక్యరాజ్యసమితి ప్రపంచ




చిరుధాన్యాల సంవత్సరంగా ప్రకటించిందన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు అచ్చిరెడ్డి, వెంకన్న, రామకోటి, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## బొడ్రాయి ప్రతిష్టా మహోత్సవం

**నడిగూడెం, డిసెంబర్ 13 ప్రభాతవార్త** మండలంలోని చాకిరాల గ్రామంలో బొడ్రాయి ప్రతిష్టా మహోత్సవ కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ఈ నెల 11న ప్రారంభమైన కార్యక్రమాలు 14తో ముగియనున్నాయి. అభయాంజనేయస్వామి ధ్వజస్తంభం, నాభిశిల, ముత్యాల పరమేశ్వరి అమ్మవారి స్థిర మంత్ర, విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాలు ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. బుధవారం విఘ్నేశ్వర పూజ, కర్మణ పుణ్యాహవచనం, పంచామృతాధివాసం, మంత్ర హోమాలు, జలాధివాసం, ఊరేగింపు, నీరాజన మంత్రపుష్పం తదితర కార్యక్రమాలను ఎంతో భక్తిశ్రద్ధలతో చేపట్టారు. వేదపండితులు శంభుని వెంకటప్రసాదశర్మ, సూరావజ్ఝల రామకృష్ణ శర్మ, అన్నావజ్ఝల ప్రసాదశర్మలు ఎంతో నిష్టతో వేద మంత్రోచ్ఛరణల మధ్య కార్యక్రమాన్ని చేపట్టారు. గ్రామస్తులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొని కన్నులవిందుగా తిలకించారు. సుదూర గ్రామాల్లో ఉంటున్న వారంతా స్వగ్రామానికి చేరుకుని బొడ్రాయి ప్రతిష్టా మహోత్సవంలో పాల్గొన్నారు. కుటుంబ సభ్యులు, బంధువులతో ఆనందోత్సాహాల నడుమ కార్యక్రమాలు జరిగాయి. తీర్థప్రసాదాల వినియోగంతో కార్యక్రమం ముగిసింది.

## బాబ్జీ గురుస్వామి మృతి పట్ల సంతాపం

*అనంతగిరి, డిసెంబర్ 13 ప్రభాతవార్త*



సీనియర్ అయ్యప్పస్వామి మాల దీక్షాదారులు సింహ తలాట బిరుదాంకితులు బాబ్జీ గురుస్వామి ఆకస్మిక మరణంతో అయ్యప్ప భక్తలోకం తీవ్ర ఆవేదనకు లోనైంది. వారి మరణం అయ్యప్ప భక్త సమాజానికే తీరని లోటని, వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, వారికి సద్గతి ప్రాప్తించాలని అఖిల భారత అయ్యప్ప దీక్షా ప్రచార సమితి జిల్లా అధ్యక్షుడు అర్వపల్లి సత్యనారాయణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, అనంతగిరి అయ్యప్ప ట్రస్టు చైర్మన్ కొండపల్లి వాసు, సమితి ముఖ్యులు జగిని ప్రసాద్, పందిరి వీరయ్య, రాష్ట్ర ఆర్గనైజర్ మహాలక్ష్మయ్య, అనంతగిరి మండల అధ్యక్షులు యరసాని మన్మదకుమార్, యరసాని రవిలు తీవ్ర సంతాపం తెలిపారు.




## సెంట్రింగ్ ఏర్పాటు లోపం - నిలిచిన పనులు

*మునగాల, డిసెంబర్ 13 ప్రభాతవార్త*



సెంట్రింగ్ నిర్మాణ లోపం కారణంగా బ్రిడ్జి నిర్మాణ పనులు నిలిచిన సంఘటన మండల పరిధిలోని తాడ్వాయిలో చోటుచేసుకుంది. ఇటీవల ఎంపి నిధుల కింద గురప్ప వాగు బ్రిడ్జి నిర్మాణ పనులు చేపట్టారు. ఈ నేపథ్యంలో బ్రిడ్జి పిల్లర్లు ఏర్పాటు చేసి స్లాబ్ వేసే క్రమంలో సెంట్రింగ్ ఏర్పాటు చేసిన విధానం సక్రమంగా లేక ఒకపక్క శ్లాబ్ పోస్తున్న క్రమంలో కుంగడం జరిగింది. దీంతో గ్రామస్తులు సంఘటనా స్థలానికి చేరుకుని నిర్మాణ పనులను నిలిపివేయాలని, తిరిగి సెంట్రింగ్ నిర్మాణం సక్రమంగా ఏర్పాటు చేయాలని కోరారు. ఈ విషయాన్ని సంబంధిత అధికారులకు తెలియజేశారు. దీంతో అధికారులు పనులను నిలిపివేయాలని ఆదేశాలు జారీ చేయడంతో తిరిగి సెంట్రింగ్ నిర్మాణాన్ని ఏర్పాటు చేసి శ్లాబ్ వేసేందుకు పటిష్ట చర్యలు చేపట్టాలని సదరు కాంట్రాక్టర్‌ను ఆదేశించారు.

## చిరుధాన్యాలపై అవగాహన సదస్సు

*అనంతగిరి, డిసెంబర్ 13 ప్రభాతవార్త*

మండలంలోని చనుపల్లి గ్రామపంచాయితీ కార్యాలయ ఆవరణలో నేడు సిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో చిరుధాన్యాల సాగు, వాటి ప్రాముఖ్యతపై అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు ఆ సంస్థ చైర్మన్ మొలుగూరి గోపి తెలిపారు. చిరుధాన్య ఉత్పత్తుల ప్రదర్శనను కూడా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చిరుధాన్యాల సాగుతో కలిగే ప్రయోజనాలను తెలియజేయనున్నారు. రైతులు, మహిళలు అవగాహన సదస్సులో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## ఆత్మీయ సమ్మేళనం

*నడిగూడెం, డిసెంబర్ 13 ప్రభాతవార్త*



1969-71లో ఎస్‌జిబిటి ట్రైనింగ్ పూర్తి చేసిన పూర్వ మిత్రులు బుధవారం నడిగూడెంలో గెట్ టు గెదర్ ఏర్పాటు చేసుకుని ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. చదువుకునే రోజుల్లో జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఉపాధ్యాయ వృత్తిలో వారు సాధించిన విజయాలను గుర్తు చేసుకున్నారు. ఉపాధ్యాయులుగా ఎంతో మంది విద్యార్థుల భవిష్యత్‌కు వారు పాటుపడ్డారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉపాధ్యాయులు జానిమియా, హమీద్‌ఖాన్, బండి రాంరెడ్డి, పాపిరెడ్డి, యాదగిరి, సోమయ్య, వీరయ్య, అరుణ, కమల, కృష్ణమూర్తి, అనంతరెడ్డి, శశిధర్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క శుభాకాంక్షలు తెలిపిన గుత్తా సుఖేందర్‌రెడ్డి

*నల్లగొండ అర్బన్,డిసెంబర్ 13, ప్రభాతవార్త:*



తెలంగాణ శాసన మండలి పర్యవేక్షణకు బుధవారం వచ్చిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డికి, తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి తన చాంబర్‌లో సన్మానించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పుష్పగుచ్ఛం అందజేసి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంతులు, శ్రీధర్‌బాబు, సీతక్క, కొండ సురేఖ, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిలకు పుష్పగుచ్ఛంలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సం ఘం జిల్లా సర్వసభ్య సమావేశాన్ని జయప్రదం చేయండి

*చౌటుప్పల్, డిసెంబర్, 13 ప్రభాతవార్త*

భువనగిరి జిల్లా కేంద్రంలో ఈ నెల 17న ఏర్పాటు చేసిన ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా సర్వసభ్య సమావేశాన్ని జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ బోయ రాములు పిలుపునిచ్చారు. చౌటుప్పల్‌లో ఆయన బుధవారం విలేకర్లతో మాట్లాడుతూ నూతన సిఎంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన రేవంత్‌రెడ్డికి అబినందనలు తెలియజేయడం జరుగుతుందన్నారు. సాధ్యమైనంత త్వరగా ఉద్యోగ ఉపాధ్యాయులకు మంచి పిఆర్‌సి ప్రకటించాలని, 2004 నుంచి నియామకమైన ఉద్యోగ ఉపాధ్యాయుల పాలిట శాపంగా మారిన సిపిఎస్ విదానాన్ని రద్దు చేయాలని ఆయన కోరారు.

## ఎమ్మెల్యే కుంభంను కలిసిన జైనపల్లి కాంగ్రెస్ నాయకులు..

*బీబీనగర్, డిసెంబర్, 13 ప్రభాతవార్త*



భువనగిరి ఎమ్మెల్యేగా విజయం సాధించిన కుంభం అనిల్‌కుమార్‌రెడ్డిని బుధవారం ఆయన నివాసంలో జైనపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి, జెజెంకి నరేందర్‌రెడ్డి, దూడల మధు, కోమటిరెడ్డి వ్యామ్‌సుందర్‌రెడ్డి, ఉగ్గి మల్లేశం, బాలనర్సింహా, మహేష్, రామచంద్రం , వెంకటేశం, రవీందర్, కర్ణాకర్, భాను, జహంగీర్, నవీన్ తదితరులున్నారు.

## అయ్యప్పలో లీనమైన బాబ్జి గురుస్వామి

*నార్కట్‌పల్లి, డిసెంబర్ 13 ప్రభాతవార్త*

గత 30 ఏళ్ళుగా నిత్య దీక్షాపరులుగా అయ్యప్పను కొలుస్తూ జవనం సాగిస్తున్న శ్రీశ్రీ రామాపురం ధర్మశాస్త్ర ఎంతో మంది అయ్యప్ప మాలా ధరులకు గురుస్వామిగా , స్వామి దీక్షలను చేయిస్తూ ఉండడమే కాకుండా పట్టణ కేంద్రంలో హరిహరపుత్ర అయ్యప్ప దేవాలయ నిర్మాణానికి మూల కారణమై ఉన్న బాబ్జి గురుస్వామిగా అందరితో పిలిపించుకున్న గురుస్వామి బుధవారం తెల్లవారుఝామున అనారోగ్యంతో కైవల్యానికి చేరుకున్నారు. ఆయనకు నార్కట్‌పల్లి పట్టణ ప్రముఖులు శ్రద్ధాంజలి వహించి స్వర్గలోక ప్రాప్తికి ప్రార్థించారు.శ్రద్ధాంజలి ఘటించిన వారిలో పసునూరి దయాకర్, బెల్లి వెంకన్న , బండారు రాంబాబు, గంధం భాస్కర్, దేవరశెట్టి నారాయణ తదితరులు ఉన్నారు.

# విద్యార్థులు అన్ని రంగాలలో రాణించాలి

..గెలుపొందిన విద్యార్థులకు అభినందనలు

....ట్రస్మా జిల్లా అధ్యక్షుడు కోడి శ్రీనివాస్

*చండూరు,13డిసెంబర్,ప్రభాతవార్త:*

ఇటీవల జరిగిన తైక్వాండో , రైఫిల్ షూటింగ్, కరాటే పోటీలో గెలుపొందిన విద్యార్థులకు స్థానిక గాంధీజీ ఇంగ్లీష్ మీడియా స్కూల్‌నందు ఏర్పాటు చేసిన అభినంద కార్యక్రమంలో ట్రస్మా జిల్లా అధ్యక్షుడు , గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాస్‌లు ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు ధృవపత్రాలు,మెడల్స్, బహుమతులను ఇచ్చి సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు మానసికంగా, ధృఢంగా తయారు కావడానికి ఈ క్రీడలు ఎంతో ఉపయోగపడతాయని ,మట్టిలో మాణిక్యాలు గాంధీజి విద్యార్థులని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ఇలాంటి ఇటువంటి క్రీడాకారులను తయారు చేస్తున్న కరాటే ట్రైనర్ శ్రీధర్ సాగర్,తైక్వాండో ట్రైనర్ రమేష్, రైఫిల్ షూటింగ్ ట్రైనర్స్ నాని, అన్వేష్‌లను అభినందించారు. గత నెల కోదాలో జరిగిన రెండవ తెలంగాణ స్టేట్ తైక్వాండో ఛాంపియన్ షిప్‌లో ఎండి రయాన్(6వ తరగతి) సిల్వర్ మెడల్ సాధించాడని తెలిపారు. మంగళవారం కోదాడలో జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రైఫిల్ షూటింగ్‌లో ఎండి. మొహరిన్(7వతరగతి),చెరుకు పూజిత(9వ తరగగతి) జల్లా స్థాయిలో



గెలుపొంది విద్యార్థులు గెలుపొంది రాష్ట్ర స్థాయి ఎస్‌జిఎఫ్ పోటీలకు ఎంపికయ్యారని తెలిపారు. అదేవిదంగా ఆదివారం రోజు నల్లగొండలో నిర్వహించిన కరాటే పోటీల్లో ఏడుగురు విద్యార్థులు రెడ్‌బెల్ట్, 12మంది ఎల్లో బెల్ట్‌ను సాధించారని తెలిపారు.ఈ కార్యక్రమంలో గాంధీజి విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపాల్స్ చెరిపల్లి రామయ్య, సత్యనారాయణ , కట్టెకోల వెంకటరావు , ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# విజయవంతంగా ముగిసిన కాంప్లెక్స్ సమావేశాలు

*నాంపల్లి,13డిసెంబర్,ప్రభాతవార్త:*

నాంపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం నిర్వహించిన చింతపల్లి,నాంపల్లి, మర్రి గూడ, గట్టుప్పల్ మండలాలలకు చెందిన తెలుగు కాంప్లెక్స్ సమావేశం విజయ వంతంగా ముగిసింది. ఈ సమావేశంలో ఆయా మండలాల తెలుగు భోధనా ఉపాధ్యా యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంప్లెక్స్ ప్రధానో పాధ్యాయులు కె.సంజీవరావు ప్రారంభోత్స వ ఉపన్యాసం చేశారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఈవో గురువారావు హాజరై తెలుగు భాష బోధన గురించి విద్యార్థుల అభ్యసనాభివృద్ధి గురించి వివరించారు.ఉన్నతి కార్యక్రమం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న కార్యక్రమంలో భాగంగా కాంప్లెక్స్ సమావేశాలు ఏర్పాటు చేసి బోధనలో





మెలకువలు, విద్యార్థుల్లో అభ్యసన అభివృద్ధిని పెంపొం దించే దిశగా ప్రభుత్వం నిర్దేశించినట్లుగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. స్టేట్ రిసోర్స్ పర్సన్ సాగర్ల సత్తయ్య కార్యక్రమానికి హాజరై ఉన్నతిలో ఉపాధ్యాయులకు బోధనా మెలకువలు వివరించారు.ఈ సమావేశంలో మండల నోడల్ ఆఫీసర్ నాగేశ్వర్‌రావు పాల్గొన్నారు. ఆయా మండలాల తెలుగు ఉపాధ్యాయులు తాము విద్యార్థులకు సులభరతంగా బోధిస్తున్న అభ్యసన పద్ధతులను చర్చల్లో పాల్గొని వివరించారు. కార్యక్రమానిఇక తెలుగు ఆర్పీలుగా కె. కృష్ణారెడ్డి, దామోదరాచారిలు వ్యవహరించారు.

## ఎమ్మెల్యే సొంత నిధులతో గుర్రెపు డెక్క తొలగింపు పనులు ప్రారంభం

*బీబీనగర్, డిసెంబర్, 13 ప్రభాతవార్త*

బీబీనగర్ మండలం బునాదిగాని కాలువ, బొల్లెపల్లి కాలువల్లో నీటి ప్రవాహానికి అడ్డంగా కాలువలో పేరుకపోయిన గుర్రెపు డెక్క ఆకులను భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి సొంత నిధులతో చేపట్టిన తొలగింపు పనులను బుధవారం ప్రారంబించగా, జెడ్పీ మాజీ చైర్మన్ కసిరెడ్డి నారాయణరెడ్డి సందర్శించి పరిశీలించారు. ఇరిగేషన్ అధికారులతో మాట్లాడి పూర్తి స్థాయిలో గుర్రెపు డెక్క ఆకును తొలించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. నిత్యం రైతులకు అందుబాటులో ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు సుర్కంటి సత్తిరెడ్డి, పొటోళ్ల శ్యామ్‌గౌడ్, గడ్డం బాల్‌రెడ్డి, గోళి నరేందర్‌రెడ్డి, గడ్డం బాలక్రిష్ణగౌడ్, చెరుకు



అచ్చయ్య, కాసుల ఆంజనేయులుగౌడ్, సందిగారి బస్వయ్య, బండారి ఆగమయ్య, గండు బస్వయ్య, సంజీవరెడ్డి, చింతల శ్రీనివాస్‌రెడ్డి, రాజేం దర్, వాసుదేవ్‌రెడ్డి, ఏలేటి కొండల్‌రెడ్డి, పల్లా బాస్కర్‌రెడ్డి, బుయ్య సంతోష్ తదితరులున్నారు.

## లక్కారం ఫీడర్ చానల్ కాలువను పరిరక్షించాలి


*చౌటుప్పల్, డిసెంబర్, 13 ప్రభాతవార్త*

చౌటుప్పల్ మండలం దండుమల్కాపురంలోని తెప్పల చెరువు నుంచి లక్కారం చెరువులోకి ఫీడర్ కాలువను పరిరక్షించాలని కోరుతూ లక్కారం కౌన్సిలర్ కొయ్యడ సైదులుగౌడ్ ఆధ్వర్యంలో మాజీ సర్పంచు పాశం సంజయ్‌బాబు తదితరులు బుధవారం తహశీల్దార్‌కు విన్నవించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 28 ఏళ్ల క్రితం నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కాలువను ఏర్పాటు చేసిందని, నాటి నుంచి నేటి వరకు కాలువ ద్వారా వర్షపు నీరు లక్కారం చెరువులోకి వస్తుందన్నారు. మల్కాపురం గ్రామంలోని చెరువు కింది భాగంలో జాతీయ రహదారి పక్కనే ఏర్పాటు చేసిన ప్రైవేటు వెంచర్ నిర్వాహకులు సదరు కాలువను పూడ్చివేసి జాతీయ రహదారి పక్క నుంచి నూతన కాలువను తొవ్వుతున్నారన్నారు. కానీ నూతన కాలువ భవిష్యత్తులో జాతీయ రహదారి విస్తరణ చేసే సమయంలో పూర్తిగా పోతుందని, పాత కాలువ ఉన్న ప్రాంతం నుంచే కొనసాగేలా చర్యలు తీసుకోవాలని కోరారు.



# ఘనంగా అయ్యప్పస్వామి మహాపడిపూజ

## ప్రత్యేక పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్)



*మిర్యాలగూడ, డిసెంబర్ 13 ప్రభాతవార్త*

పట్టణంలోని 6వ వార్డులో బండి కన్వెన్షన్‌హాల్లో బిఎల్ఆర్ బ్రదర్స్ అధ్వర్యంలో అయ్యప్ప మహాపడిపూజ కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా కన్నుల పండుగగా నిర్వహించారు. పవిత్రకార్తీకమాసం సందర్భంగా గత నెల రోజులుగా ప్రతి ఏడాది నిర్వహించే అనవాయితీలో భాగంగా బండి కన్వెన్షన్‌హాల్లో మాల దారణ చేసిన స్వాములకు నిత్యాన్నదానాన్ని ఏర్పాటు చేశారు. కార్తీకమాసం చివరి రోజైన బుధవారం శ్రీను గురుస్వామి అధ్వర్యంలో కేరళ సాంప్రదాయ పద్ధతుల్లో అయ్యప్పస్వామి మహాపడిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. మిర్యాలగూడ నియోజకవర్గ వ్యాప్తంగా వేలాదిగా మాలధారణ స్వాములు పాల్గొన్నారు. గజల్ శ్రీనివాస్ అధ్వర్యంలో అయ్యప్పస్వామి భజన కార్యక్రమాన్ని అధ్యంతం ఉత్సాహభరితంగా నిర్వహించారు. స్వామి కీర్తనలు, భజనల్లో స్వాములు,భక్తులు భక్తి పారవశంతో మునిగితేలారు. మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్), జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేతావత్ శంకర్‌నాయక్, మిర్యాలగూడ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాయం ఉపేందర్‌రెడ్డిలు ముఖ్యఅతిధులుగా హాజరై కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం స్వాములకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి నెల రోజుల పాటు నిర్వహించిన ఉచిత అన్నదాన వితరణకు స్వస్తి పలికారు. ఈ కార్యక్రమంలో నూకల వేణుగోపాల్‌రెడ్డి, చిలుకూరి బాలు, కౌన్సిలర్లు దేశిడి శేఖర్‌రెడ్డి, కొమ్ము శ్రీనివాస్, బండి యాదగిరిరెడ్డి, మంత్రాల రుణాల్‌రెడ్డి, పందిరి అనితతో పాటు గార్లపాటి శేఖర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రవినాయక్, మల్లారెడ్డి, దైద కాశయ్య, అబ్బాస్, పొదిల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# భూసార పరీక్షల కనుగుణంగా ఎరువులను వాడాలి

## ఎడిఎ పోరెడ్డి నాగమణి



*ఐలాపురం(మిర్యాలగూడరూరల్), డిసెంబర్ 13 ప్రభాతవార్త*

రైతులు మట్టి నమూనాలు సేకరించి వ్యవసాయ అధికారుల వద్ద భూసార పరీక్షలు చేయించుకొని అందుకనుగుణంగా ఎరువులను విని యోగించుకోవాలని మిర్యాలగూడ వ్యవసాయ డివిజన్ సహాయ సంచాలకులు పోరెడ్డి నాగమణి అన్నారు. బుధవారం మిర్యాలగూడ మండలంలోని ఐలాపురంలో వరికి ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించారు. యాసంగిలో నీటి లభ్యత తక్కువగా ఉన్నందున పొలాలను బీడు భూములుగా వదిలేయకుండా మినుము, పెసర, ఉలవ, బొబ్బెర, జొన్న, రాగి, సజ్జ లేదా పశుగ్రాసం తదితర వర్షాధార ప్రత్యామ్నాయ పంటలను సాగు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారిణి గుర్రం సరిత, వ్యవసాయ విస్తరణాధికారులు అజ్మీరా సైదులు, ఎండి షఫీ, ఎఫ్‌పిఓ సభ్యులు ఎస్.వెంకన్న, రైతులు పాల్గొన్నారు.

# కసూర్బా గాంధీ పాఠశాల నూతన భవనాన్ని వెంటనే పూర్తి చేయాలి



*మిర్యాలగూడ, డిసెంబర్ 13 ప్రభాతవార్త*

అడవిదేవులపల్లి మండలంలోని నిరుపేద విద్యార్థినిలు సుమారు 250మంది కస్తూర్బాగాంధీ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్నారని, ఇప్పటి వరకు నూతన భవనం పూర్తి కాకపోవడంతో విద్యార్థినిలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు అకారపు నరేష్, ఖమ్మంపాటి శంకర్ పేర్కొన్నారు. బుధవారం ఎస్ఎఫ్ఐ అధ్వర్యంలో నల్లగొండ జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థినిలకు సరిపోను గదులు లేక వర్షాకాలంలో దోమలకాటుకు గురై విషజ్వరాలు వచ్చే అవకాశాలు ఉన్నాయన్నారు. రెండు కోట్ల 70లక్షలతో నిర్మాణానికి ప్రారంభమైన భవనం 80శాతం పనులు పూర్తి చేసిన కాంట్రాక్టర్ వెళ్లిపోయారని, జిల్లా విద్యాధికారులు రిటెండర్ పిలిపించి మిగిలిన పనులు పూర్తి చేసిన అనంతరం ప్రహరి పనులను చేపట్టాలన్నారు.లేని పక్షంలో విద్యార్థినిలతో ఉద్యమాలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షుడు కుర్రా సైదానాయక్, వీరన్న, సంతోష్, అనంద్, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణం

*మఠంపల్లి డిసెంబర్ 13 ప్రభాతవార్త*

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మిచెంచులక్ష్మిసమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్రో క్తంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయంలో బుధవారం ప్రత్యేకపూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు.ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్ కుమార్, మట్టపలి రావు,కార్యనిర్వహణఅధికారి సిరికొండ నవీన్,అర్చకులు రామాచార్యు లు,పద్మ నాభాచాం ర్యలు,బదరీ నారాయ ణచార్యు లు,లక్ష్మినర్సి ంహమూర్తి,ఆంజనేయాచార్యులు,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.






# సర్పంచ్ అనుముల శ్రీనివాస్‌రెడ్డికి ఘన సన్మానం

*త్రిపురారం,13డిసెంబర్,ప్రభాతవార్త:*



మండల కేంద్రంలోని శ్రీ సాయిబాబా ఆశ్రమంలో దాతల సహకారంతో కార్తీక మాసం సందర్భంగా నిర్వహించిన మహాన్నదాన వితరణ కార్యక్రమం బుధవారం ముగిసింది.ఈ సందర్భంగా కార్యక్రమ నిర్వహణకు సహకరించిన సర్పంచ్ అనుముల శ్రీనివాస్‌రెడ్డిని శ్రీ సాయిబాబా ఆశ్రమ నిర్వాహకులు చెంచల రాంబాబు, దేవీఉపాసకులు ఇండ్ల ఎల్లయ్యస్వామి ఆధ్వర్యంలో పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆశ్రమం ఆధ్వర్యంలో ప్రతిరోజు సుమారు 200మంది మాలధారణ స్వాములకు మహాన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించడం సంతృప్తిని ఇచ్చిందన్నారు. ఇలాంటి దైవిక కార్యక్రమాలకు సహకరించిన, పాల్గొన్నవారందరికీ స్వామివారి కృపా కరుణ కటాక్షాలు ఎల్లవేళలా ఉంటాయన్నారు.

# ఘనంగా అయ్యప్పస్వాముల మండల పూజ

## -మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు

*మిర్యాలగూడ, డిసెంబర్ 13 ప్రభాతవార్త*



మిర్యాలగూడ పట్టణం అశోక్‌నగర్‌లో గల అయ్యప్పస్వామి అలయంలో అయ్యప్ప స్వాముల మండల పూజను బుధవారం ఘనంగా నిర్వహించారు. మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు, తెలంగాణ రాష్ట్ర రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కర్నాటి రమేష్‌లు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం స్వామి వారి అభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసిలు సేవ్యానాయక్, అంగోతు లలితాహాతి రాంనాయక్, అలయ శాశ్వత చైర్మన్ ముక్కపాటి వెంకటేశ్వర్‌రావు, మాశెట్టి శ్రీనివాస్, నాయుడు, గుడపాటి నవీన్, రాము, బిఅర్ఎస్‌నాయకులు అన్నభీమోజు నాగార్జునాచారి తదితరులు పాల్గొన్నారు.

# 16న క్రీడాకారుల ఎంపిక ఎస్జిఎఫ్ కార్యదర్శి ఇందిరారెడ్డి

*మిర్యాలగూడ, డిసెంబర్ 13 ప్రభాతవార్త*

ఈనెల 16న ఉమ్మడి నల్లగొండ జిల్లాస్థాయి బేస్‌బాల్,బీచ్‌వాలీవాల్, కార్యమ్ బాలబాలికల జట్లకు క్రీడాకారుల ఎంపిక నిర్వహిస్తున్నట్లు ఎస్జిఎఫ్ కార్యదర్శి ఇందిరారెడ్డి తెలిపారు. బుధవారం స్థానికంగా అమె మాట్లాడుతూ ఉమ్మడి నల్లగొండ జిల్లాస్థాయి అండర్-19 బాలబాలికల జిల్లా జట్లకు అడే క్రీడాకారును నల్లగొండ మేకల అభినవ్ అవుట్‌డోర్ స్టేడియంలో ఎంపిక చేయనున్నట్లు పేర్కొన్నారు. అసక్తి గల క్రీడాకారులు ఈనెల 16న ఉదయం 10గంటల వరకు బోనాఫైడ్ సర్టిఫికెట్‌తో పాటు పదవ తరగతి మెమోతో హాజరుకావాల్సిందిగా కోరారు.

# సమ్మె బాటలో తపాలా ఉద్యోగులు

## గ్రామీణ ప్రాంతాలలో పోస్టల్ సేవలకు అంతరాయం

నూతనకల్, డిసెంబర్ 13, (ప్రభాతవార్త):

కమలేష్ చంద్ర కమిటీ సిపారసులను అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నందున దేశవ్యాప్తంగా గ్రామీణ తపాలా ఉద్యోగులు చేపట్టిన నిరవధిక సమ్మెబాటలో బాగంగా మండల కేంద్రంలో తపాలా కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తపాలా ఉద్యోగులు వెంటనే 8 గంటల పనిని కల్పించి సివిల్ సర్వెంట్ చేయాలని డిమాండ్ చేశారు. సీనియర్ జిడిఎస్ ఉద్యోగులకు 12, 24, 36 సంవత్సరాల సర్వీస్‌కు అదనపు ఇంక్రిమెంట్లు ఇవ్వాలని జిడిఎస్‌లకు వెంటనే వైద్య సదుపాయం కల్పించాలని గ్రూప్ ఇన్సూరెన్స్ గ్రాట్యుటీ 5 లక్షలకు పెంచాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తపాలా సిబ్బంది సోమేశ్వరరావు, బాస్కర్, నవీన్, ప్రియాంక, దివ్య, నాగరాజు, సతీష్, నసీరుద్దీన్, నాగు, పవన్, తదితరులు పాల్గొన్నారు.






# ఉచిత బస్సు ప్రయాణం వల్ల ఉపాధిని కోల్పోతున్న ఆటో డ్రైవర్లను ప్రభుత్వం

## ఐఎఫ్‌టీయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. జనార్ధన్

ఆలేరు, డిసెంబర్ 13, (ప్రభాతవార్త):

కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన హామీలలో భాగంగా అమలు చేస్తున్న, మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం వల్ల ఉపాధిని కోల్పోయి రోడ్డున పడిన ఆటో డ్రైవర్లను ఆదుకోవాలని బారత కార్మిక సంఘాల సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. జనార్దన్ డిమాండ్ చేశారు. బుధవారం పట్టణ కేంద్రంలో ఆటో డ్రైవర్ల యూనియన్ ఆధ్వర్యంలో పెద్ద వాగు నుండి బస్టాండ్, రైల్వే గేట్ మీదుగా స్థానిక తహశీల్దార్ కార్యాలయం వరకు ఆటో డ్రైవర్లు ధర్నా చేపట్టారు. అనంతరం తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు దండు ఐలయ్య, పంజాల మహేందర్, గడ్డమీది వెంకటేష్, బేతి వెంకటేష్, మిట్టపల్లి పాండు, కల్లెం రాజు, తమ్మడి రమేస్, ఐలి శ్రీను, ఉచంతల మల్లేస్, దాసరి మల్లేస్, నీరటి రాన్నర్సయ్య, కల్లెం నర్సింహులు, గోవింద బిక్షపతి, వెంకటేస్ తదితరులు పాల్గొన్నారు.




# విద్యుత్‌కు అంతరాయం

మఠంపల్లి డిసెంబర్ 13 (ప్రభాతవార్త

ఈనెల 15వతేది శు క్రవారం 132 కెవి. మఠంపల్లి సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా ఉదయంనుండి సాయంత్రంవరకు విద్యుత్ నిలిపివేయడం జరు గుతుందని ప్రజలు సహకరించాలని విద్యు త్ ఏఈ బుధవారం విలేకరులకు ఒక్రపకటనలో తెలియజేశారు.

# ఎమ్మెల్యేకు ఘనంగా సన్మానం

ఆలేరు, డిసెంబర్ 13, (ప్రభాతవార్త):



ఆలేరు అసెంబ్లీ నియోజకవర్గం గత ఎన్నికల్లో బరాస పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గొంగిడి సునీత మహేందర్‌రెడ్డిపై కాంగ్రెస్ పార్టీ అబ్యర్థిగా ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య బారీ మెజార్టీతో గెలుపొందడంతో ఆలేరు నియోజకవర్గం బిసి సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు ఖమ్మంపెల్లి శ్రీరాములు ఆధ్వర్యంలో బుధవారం రోజున ఎమ్మెల్యే నివాసంలో పుష్పగుచ్చంతో శుభాకాంక్షలు తెలుపుతూ శాలువాతో ఘనంగా సత్కరించారు. ఆయన వెంట బాహదూర్ పేట మాజీ గొర్ల పెంపకదారుల సంఘం అధ్యక్షులు బర్మా మల్లయ్య, రయ్యప్ప తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ ఎన్నికల రిజర్వేషన్లను సవరించాలి

వేములపల్లి, డిసెంబర్ 13 (ప్రభాతవార్త):



త్వరలో నిర్వహించనున్న గ్రామ పంచాయతీ ఎన్నికలలో ప్రస్తుతం ఉన్నటువంటి రిజర్వేషన్లపై సమీక్షించి సవరించాలని వేములపల్లి గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు నాగవెళ్ళి మధు అన్నారు. బుధవారం మండల పరిధిలో ఆయన మీడియాతో మాట్లాడుతూ వేములపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ గత రెండు పర్యాయాలు జనరల్ కేటగిరికి కేటాయించడం జరిగిందన్నారు. త్వరలోనే గ్రామ పంచాయతీ సర్పంచ్ వార్డు సభ్యుల పదవీకాలం ముగుస్తుందని తిరిగి గ్రామ పంచాయతీ సర్పంచ్ వార్డు సభ్యుల ఎన్నికల్లో ప్రస్తుతం ఉన్న రిజర్వేషన్లను రొటేషన్ పద్ధతిలో కాకుండా జనాభా ప్రాతిపాదికన సర ్పంచ్ వార్డు సభ్యుల పదవులకు రిజర్వేషన్లను నిర్ణయించి తదుపరి గ్రామ పంచాయతీ ఎన్నికలను నిర్వహించాలని అధికారులను, ప్రభుత్వాన్ని ఆయన కోరారు.

# వేములపల్లికేజిబివిలో సమగ్ర పరిశీలన

మాడ్గులపల్లి, డిసెంబర్ 13 (ప్రభాతవార్త):



మండల పరిధిలోని కుక్కడం గ్రామంలోని వేములపల్లి బాలిక వి ద్యా లయంలో సమగ్ర పరిశీలనలో భాగంగా 14మంది సభ్యులతో కూడిన సమగ్ర పరిశీలన బృందం ఉదయం అల్పాహారం నుంచి సాయంత్రం ప్రార్థన సమయం వరకు అన్ని విషయాలను సమగ్రంగా పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ప్యానల్ టీంహెడ్ బూరుగు రమేష్ మాట్లాడుతూ కస్తూర్బాగాంధీ బాలిక విద్యాలయంలో రుచికరమైన భోజనం, పరిశుభ్రత, తరగతి గది బోధన, విద్యార్థుల ప్రవర్తన, పాఠశాల రికార్డులు, పరీక్షల నిర్వహణ, విద్యార్థుల స్థాయి గ్రేడుల నమోదు తదితర విషయాలను మా టీం సభ్యులతో కలిసి క్షుణ్ణంగా పరిశీలించడం జరిగిందన్నారు. కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంలో అన్ని విషయాలు ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్వహించడం జరుగుతుందని సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్యానల్ టీం సభ్యులు గుడిపాటి కోటయ్య, ఉపేందర్, అప్జల్ షరీఫ్, కొండకింది శ్రీను, రాధిక, హేమనాయక్, అనురాధ, శైలజ, పోకల వెంకటేశ్వర్లు, బాబ్లా నాయక్, చంద్రశేఖర్, ఇస్మాయిల్, అంజయ్య, మచ్చ వెంకటేశ్వర్లు, కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం వేములపల్లి ప్రత్యేక అధికారిని వసంతకుమారి, సిబ్బంది సునీత, జ్యోతి, అనూష, జైబున్నీసా, జో ్యత్స్న, సునీత, కల్పన, తిరుపతమ్మ, పరమేశ్వరీ, లలిత, శిరీష, భవాని, అరుణ తదితరులు పాల్గొన్నారు.

# వెంకేపల్లి ఆలయ నూతన కార్యవర్గ కమిటీ ఎన్నిక

నూతనకల్, డిసెంబర్ 13, (ప్రభాతవార్త):



మండల పరిధిలోని వెంకేపల్లి గ్రామంలోని శ్రీ సీతారామాంజనేయ స్వామి, శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ నూతన కార్యవర్గ కమిటీని బుధవారం ఎన్నుకున్నట్లు ఆ సంఘం అధ్యక్షులు చిర్ర విజయ్‌కుమార్ తెలిపారు. ఉపాధ్యక్షులుగా ఎలిపెద్ది రవీందర్‌రెడ్డి, కార్యదర్శులుగా మారోజు సదానందచారి, సైరెడ్డి వెంకటరెడ్డిలను, కోశాధికారులుగా తోటుకునూరు సైదులుగౌడ్, ఇమ్మడి విజయ్‌కుమార్‌లను, చిట్టి నిర్వహణదారులుగా దేశ గాని కరుణాకర్‌గౌడ్, కట్టపోలోజు సతీష్, సలహాదారులుగా చూడి మధుసుదన్‌రెడ్డి, వీరారెడ్డి, ఇమ్మడి విజయ్‌కుమార్, దూది ఎల్లయ్యలను గౌరవ సభ్యులను తదితరులను ఎన్నుకున్నట్లు వారు తెలిపారు.

# ఘనంగా పాస్టర్ రెంటాల ఆంథోని వర్ధంతి

## నివాళులర్పించిన బిషప్ డా. దుర్గం ప్రభాకర్

పెన్‌పహాడ్, డిసెంబర్ 13, (ప్రభాతవార్త):

మండల కేంద్రంలోని బెతేల్ గ్లోబల్ చర్చ్ నందు పాస్టర్ రెంటాల ఆంథోని మొదటి వర్ధంతి ఆయన బార్య రెంటాల విజయలక్ష్మీ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన సూర్యాపేట జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బిషప్ దుర్గం ప్రభాకర్ అంటోని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పాస్టర్ రవికుమార్ క్రీస్తూ సేవలో ఎంతో మంది పాస్టర్స్‌కు అతిధ్యం ఇచ్చి పేద పాస్టర్స్‌కు సువార్తకు చేయూత నందించేవారని, ఆయన చేసిన సేవ ఎంతో గొప్పదని ఆయన గుండెపోటుతో మరణించడం ఎంతో బాధకరమని అంటోని మరణం కుటుంబానికి తీరని లోటని అన్నారు. ఈ కార్యక్రమంలో కావనెంట్ చర్చ్ జిల్లా నాయకులు పాస్టర్ అల్లూరి అబ్రాహాము, బిషప్ డా. యం.పి.హెచ్. హెచ మోజెస్, పాస్టర్స్ జాన్ ప్రకాష్, రాజారత్నం, జీవరత్నం, యల్క ప్రభాకర్, లాజర్, ఏసురత్నం, సుధాకర్, డికెన్ పాదర్, యాకోబు తదితరులు పాల్గొన్నారు.



# పార్లమెంట్ ఎన్నికలకు సిద్దం కావాలి

# శ్యామ్ సుందర్‌రావు

ఆలేరు, డిసెంబర్ 13, (ప్రభాతవార్త):



పార్లమెంట్ ఎన్నికలకు సిద్ధం కావాలని కార్యకర్తలకు జిల్లా బిజెపి అధ్యక్షులు పీవీ శ్యామ్ సుందర్‌రావు పిలుపునిచ్చారు. బుధవారం రోజున ఆలేరు పట్టణ కేంద్రంలో స్థానిక బారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంకు హాజరై ఈ సందర్భంగా వారు మాట్లాడూత గత అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను సమీక్షించుకొని రాబోయే పార్లమెంట్ ఎన్నికలకు సిద్ధం కావాలని కోరారు. బూతు వారిగా బాల బాలను సరి చూసుకోవాలని వారు కోరారు. ఈ సమావేశంలో అసెంబ్లీ కన్వీనర్ చిరిగే శ్రీనివాస్ పట్టణ అధ్యక్షులు బడుగు జహంగీర్ పట్టణ ప్రధాన కార్యదర్శులు పులివలుపుల మహేస్, కటకం రాజు, జిల్లా కార్యవర్గ సభ్యులు తోట మల్లయ్య, సముద్రాల శ్రీనివాస్, వస్తం ఆంజనేయులు, కల్లెం రాజు, పత్తి రాములు పాల్గొన్నారు.

# మండలంలో స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు

**కమలాపూర్, ప్రభాత వార్త:**



కమలాపూర్ మండలంలోని ఎంపిపిఎస్ టాకీస్ ఏరియా పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవ కార్యక్రమం నిర్వహించుకున్నారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా పాఠములను బోధించారు. భారత మొదట ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ అభిప్రాయపడినట్లు, భారతదేశంలో ప్రజాస్వామ్యం నిరాటకంగా కొనసాగాలంటే పాఠశాలలోని తరగతి గదిలో విద్యార్థులలో పరిపాలన అనుభవాలను అభివృద్ధి చెందాలని అభిప్రాయబడిన్నారు. స్వయం పరిపాలన దినోత్సవంలో భాగంగా విద్యార్థులలో పరిపాలన నైపుణ్యాలు పెరిగి రేపటి భావి భారత పౌరులుగా భారతదేశ అభివృద్ధిలో విద్యార్థులు భాగస్వాములుగా అవుతారని ముఖ్య అధితిగా హజరైన జడ్‌పిహెచ్ఎస్ బాయ్స్ కమలాపూర్ ప్రధానోపాధ్యాయులు ఎం. రాజ మల్లయ్య అభిప్రాయబడ్డారు. ఈ కార్యక్రమంలో మండల నోడల విద్యాధికారి శ్రీధర్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పిడబ్ల్యూసి పవన్ కుమార్‌లు మాట్లాడుతూ విద్యార్థులు తమ ఎంపిక చేసుకున్న గోల్స్‌ని సాధించాలని, దానికి తగట్టుగా ఉపాధ్యాయులు, విద్యార్థులను సంసిద్ధులుగా చేయాలని కోరారు. విద్యార్థులు విషయ పరిజ్ఞానం పెంపొందించుకోవడానికి తరగతి వారి సామర్ధ్యాలు సాధించడానికి, ఉన్నత లక్ష్యాలు అందిపుచ్చుకోవాలని ఉపాధ్యాయులు, తోటి సిబ్బంది పాత్ర ఎంతో కీలకమని సిబ్బందిని కొనియాడారు. మౌళిక వసతుల పట్ల విద్యార్థుల అకాడమిక్ స్టాండర్స్ పట్ల పై అధికారులు మా పాఠశాల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫిజియోథెరపి డాక్టర్ నాగ వంశీ, ప్రత్యేక ఆహ్వానితులుగా విచ్చేసిన తిరునహరి శ్రీనివాస్, ఎస్‌జిటి గూడూరు, ఎస్ ప్రకాష్ బాబు, రిసోర్స్ పర్సన్ ఎంపిపి ఎస్. కమలాపూర్, ఉపాధ్యాయులు జె. కాంతయ్య, సిహెచ్ మమత, సిఆర్‌పిలు సుభాష్, శ్రీనివాస్, ఎంఆర్‌సి సిబ్బంది స్వర్ణ, స్రవంతి, ఐఆర్‌పి రవి, పాఠశాల విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు, ఎస్ఎంసి చైర్మన్, సభ్యులు పాల్గొన్నారు.

# యువకుడి మిస్సింగ్.. పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు.. కేసు నమోదు

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:**

కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట పోలీస్ స్టేషన్ పరిధిలోని మల్యాల గ్రామానికి చెందిన బొమ్మ ప్రశాంత్ అనే 30సంవత్సరాల యువకుడు మంగళవారం ఉదయం 10గంటల ప్రాంతంలో జమ్మికుంటకు వెళ్తున్నానని చెప్పి ఏ రాత్రి అయిన ఇంటికి తిరిగిరాకపోవడం, సెల్‌ఫోన్ కూడా స్విచ్ ఆఫ్ రావడంతో తండ్రి తిరుపతి, కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనకు గురై అర్ధరాత్రి వరకు తిరిగారు. జమ్మికుంట, ఇల్లందకుంట పోలీస్ స్టేషన్‌లలో జరిగిన సంఘటనపై పోలీస్ అధికారులకు తెలియజేసినప్పటికి ఆ రాత్రి ఎలాంటి లభించకపోవడంతో బుధవారం ఉదయం ఇల్లందకుంట పోలీస్ స్టేషన్‌లో తన కుమారుడు బొమ్మ ప్రశాంత్ కనిపించడంలేదని తండ్రి తిరుపతి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాజ్‌కుమార్ తెలిపారు.



పూర్తి వివరాల్లోకి వెళ్తే బొమ్మ ప్రశాంత్ కొంత కాలం క్రితం హన్మకొండ జిల్లా పర్కాల ఆక్సిస్ బ్యాంక్‌లో ఉద్యోగం చేసాడని, ఇటీవల ఆ ఉద్యోగం వదిలిపెట్టి వేరే ఉద్యోగం కోసం ప్రయత్నిస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు. ప్రశాంత్‌కు మూడు సంవత్సరాల క్రితమే హుజురాబాద్ మండలం ఇప్పల్‌నర్సింగాపూర్ గ్రామానికి చెందిన యువతితో వివాహం జరిగిందని, రెండు నెలల క్రితమే వీరికి ఒక కుమారుడు జన్మిం చినట్లు గ్రామస్తులు తెలిపారు. ఉద్యోగరిత్యా ఏం సంపాదన లేదన్న విషయంలో భార్యభర్తల మధ్య కొద్ది రోజులుగా మనస్ప ర్ధలు వచ్చినట్లు తెలియవచ్చింది. ఏదిఏమైనప్పటికి ప్రశాంత్ మూడు రోజులుగా కనిపించకపోవడంతో రెండు కుటుంబాలలో తీవ్ర ఆందోళన వ్యక్తం అవుతున్నాయి.

# పాఠశాల స్థలాన్ని ఆట స్థలానికి కేటాయించాలని అధికారులకు వినతి పత్రం

**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:**

జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని శాంతినగర్ కాలనీలో ప్రాథమిక పాఠశాల చాలా కాలం నుండి పిల్లలు లేక మూతపడింది. అట్టి పాఠశాల ఆవరణలో గత కొంత కాలంగా గ్రామపంచాయతీకి సంబంధించిన నర్సరిని నిర్వహిస్తున్నారు. కానీ మూతపడిన పాఠశాల ఆవరణలో శాంతినగర్ కాలనీ ఏరియాలోని పిల్లలు ఆడుకోవడానికి ఆటస్థలంగా వాడుకొనుటకు అనుమతించాలని మండల తహాశీల్దార్ రజిని, మండల విద్యాధికారి విడపు శ్రీనివాస్, ఎంపిడివో కల్పనకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా శాంతి నగర్ కాలనీవాసులు మాట్లాడుతూ మా గ్రామ పరిధిలోని ప్రాథమిక పాఠశాల చాలా సంవత్సరాలుగా పిల్లలు లేరని, మూతవేశారని, ఆ పాఠశాల ఆవరణలో మా గ్రామ సర్పంచ్ స్వంత స్థలంలో నిర్వహించిన నర్సరీని అక్కడ నుండి తొలగించి మా గ్రామంలోని ఇండ్ల మధ్యలో గల పాఠశాల ఆవరణలో నిర్వహి స్తున్నారు. ఈ స్థలంలో నర్సరీ నిర్వహించడం వలన రోజు చెట్లకు నీరు పట్టడం వలన ఆ ప్రాంతం అంతా తేమగా ఉంటుందన్నారు. ఈ క్రమంలో ఆ స్థలంలో పాములు, తేళ్ళు తిరుగుతున్నాయని, మా పిల్లలు అటు వైపుగా వెళ్ళడం వలన ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. అంతేకాకుండా ఊరు బయట నిర్వహించాల్సిన నర్సరిని మా ఇండ్ల మధ్యలో నిర్వహించడం వలన దీనిని తొలగించమని గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్ కి పంచాయతీ కార్యదర్శిలకు గత 2 సంవత్సరముల నుండి రెండు మార్లు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేసినప్పటికి వారు ఏ విధమైన చర్యలు తీసుకోకుండా నర్సరిని అలాగే నిర్వహిస్తున్నారని తెలిపారు. ఆ ప్రాంతంలో నర్సరిని తొలగించినచో ఆ స్థలాన్ని మా గ్రామ పిల్లలు ఆడుకొనుటకు ప్లే గ్రౌండ్ గా వినియోగిం చుకుంటామని, మేము మొరపెట్టుకున్నా కూడా మా మాటలు పట్టించుకోకుండా మమ్మల్నీ బెదిరింపులకు గురి చేస్తున్నారని వారు ఆరోపించారు. అడ్డు వస్తే కేసులు పెడతామని సర్పంచ్, ఉప సర్పంచ్, ఫీల్డ్ అసిస్టెంట్ కార్యదర్శి బెదిరిస్తున్నారని తెలిపారు. ఈ విషయాన్ని పూర్తి స్థాయిలో పరిశీలించి మా ఇండ్ల మధ్యలో నిర్వహిస్తున్న నర్సరీ వలన మాకు మా పిల్లలకు ప్రమాదం జరిగే అవకాశం ఉన్నందున అట్టి నర్సరీని ఇది వరకు నిర్వహించిన స్థలంలోకి లేదా వేరే ఎక్కడైనా నిర్వహించేలా చర్యలు తీసుకుని పాఠశాల స్థలంలో మా పిల్లలు ఆడుకోవడానికి ఆ స్థలం కొరకు వదిలిపెట్టేలా చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా అక్కడ జరిగే ప్రమాదాలను నివారించేలా చర్యలు తీసుకుని మాకు న్యాయం చేయగలరని గ్రామస్థులు సాంబయ్య, మధు, రఫీ, సలీం, రమేష్, సారయ్య, కృష్ణ, స్వామి, రియాజ్ తో పాటు తదితరులు కోరారు.

# జమ్మికుంట మండల సాంస్కృతిక సంఘం మండల అధ్యక్షునిగా డాక్టర్ వేముల అశోక్

**జమ్మికుంట, ప్రభాత వార్త:**

సమాజంలో కలలను ప్రోత్సహించి కళాకారులను సమాజానికి అందించడమే తమ లక్ష్యమని కరీంనగర్ జిల్లా సాంస్కృతిక సంస్థల కళాకారుల సమాఖ్య అధ్యక్షుడు వైఎస్ శర్మ తెలిపారు. హుజురాబాద్ డివిజన్ అధ్యక్షుడు శంకర్ ఆధ్వర్యంలో జమ్మికుంట మండల సాంస్కృతిక కళాకారుల సమాఖ్య నూతన కార్యవర్గం ఎన్నికలు నిర్వహించారు. అధ్యక్షుడిగా జమ్మికుంట మండలం జగ్గయ్యపల్లి గ్రామానికి చెందిన డాక్టర్ వేముల అశోక్ ఏకగ్రీవంగా ఎన్నిక కాగా ఉపాధ్యక్షుడిగా రంగు లింగయ్య ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జమ్మికుంట మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో ఉన్నటువంటి కళాకారులను గుర్తించి వారిని ప్రోత్సహించి వారి ప్రతిభను బట్టి కలను చూపించే అవకాశం ఇస్తున్నామని, దీన్ని మండల ప్రజలు ఉపయోగించుకోవాలని కోరారు. జిల్లా ఉపాధ్యక్షులు బోళ్ళ కొమురెల్లి, డైరెక్టర్ నర్సింగోజు, రవీంద్ర చారి, వీణవంక మండల గౌరవ అధ్యక్షుడు రామస్వామి, అధ్యక్షుడు గడ్డం నారాయణ, గోనెల సమ్మయ్య, దూలం సురేష్, శంకరపట్నం మండల అధ్యక్షులు పడాల సత్తన్న, వల్భాపూర్ గ్రామ గౌరవ అధ్య క్షులు రాజమౌళి గౌడ్, మాజీ సర్పంచ్ కొమురయ్య, నాం పల్లి కొమురయ్య పాల్గొన్నారు.



# స్వామి వారికి లక్ష పుష్పార్చన

*నార్కట్‌పల్లి, డిసెంబర్ 13 ప్రభాతవార్త*



ప్రతి నెల అమావాస్య సందర్భంగా తెలంగాణ శైవక్షేత్రంగా విరా జిల్లుతున్న చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దివ్యక్షేత్రంలో జరిగే అమావాస్య జాతర అత్యంత వైభవంగా బుధవారం నిర్వహించారు. సాయంకాలం ఆలయ మహామండపంలో స్వామి అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలకు ఆలయ ప్రధానార్చకులు పోతులపాటి రామలింగేశ్వర శర్మ మరియు అర్చక బృందం ఆధ్వర్యంలో వేదమంత్రోచ్ఛరణల మధ్య లక్ష పుష్పార్చన కార్యక్రమాన్ని భక్తుల శివనామ స్మరణల మధ్య నిర్వహించారు. అమావాస్య అందునా కార్తీక మాసం చివరి రోజు , సోమవారం కావడంతో అనేక ప్రాంతాల నుండి తరలి వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణమంతా కోలాహలంగా మారి ఆధ్యాత్మికతతో కూడిన పండుగ వాతావరణం సంతరించుకుది. కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణాధికారి ఎస్. నవీన్ కుమార్, ఆలయ సిబ్బంది, అశేష భక్తజనవాహిని పాల్గొన్నారు.



# 1400కన్న ఎక్కువ ఓటర్లు ఉంటే.. ఆదనపు పోలింగ్ కేంద్రం ఏర్పాటు.. తహసిల్దార్

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:**

రానున్న పార్లమెంట్ ఎన్నికలలో ఓటర్లు సజావుగా.. సకాలంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి ఒక పోలింగ్ కేంద్రంలో 1400కన్న ఎక్కువ ఓటర్లు ఉన్న పక్షంలో అన్ని రాజకీయ పార్టీల నేతలతో సమాలోచనలు చేసి, ఎన్నికల కమీషన్ నిబంధనలకు లోబడి కొత్త పోలింగ్ బూత్‌ను ఏర్పాటు చేయడానికి చర్యలు గైకొనడం జరుగుతుందని తహసిల్దార్ కె విజయ్‌కుమార్ అన్నారు. బుధవారం ఎమ్మార్వో కార్యాలయంలో డ్రాఫ్ట్ ఓవర్ లిస్టు ప్రచురణ వివరాలపై కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్, టిడిపి రాజకీయ పార్టీ నేతలతో సమన్వయ సమావేశం నిర్వహించారు. దీనికి సంబంధించిన ఎన్నికల నియమావళి, నిబంధనలను తహసిల్దార్ రాజకీయ పార్టీల నేతలకు వివరించడం జరిగింది. జిల్లా ఎన్నికల అధికారుల ఆదేశాల మేరకు సకాలంలో ఎక్కువ సంఖ్యలో ఉన్న పోలింగ్ కేంద్రాలను గుర్తించి కొత్త వాటి ఏర్పాటుకు పై స్థాయికి నివేదికలు పంపవల్సి ఉన్నదని తహసిల్దార్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో వై శశిధర్, కె శ్రీనివాస్, సొల్లు బాబు, ఎస్‌కె ఫయాజ్‌లతో పాటు పలువురు ప్రతినిధులు పాల్గొన్నారు.

# నర్సరీ పెంపకం పై శిక్షణ కార్యక్రమం

**కమలాపూర్, ప్రభాత వార్త:**

మండల పరిషత్ అభివృద్ధి అధికారి గుండె బాబు ఆదేశాల మేరకు కమలాపూర్ మండలం ఉప్పల్ గ్రామపంచాయతీ నర్సరీ యందు నర్సరీ పెంపకం, నిర్వాహణపై శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి అదనపు జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీనివాస్ యాదవ్, ప్లాంటేషన్ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి హజరైయ్యారు. ఈ కార్యక్రమంలో నర్సరీ నిర్వహణపై ప్లాంటేషన్ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి, అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులకు ఉపాధీ హామీ సిబ్బందికి, వన సేవకులకు, విత్తన సేకరణ, విత్తనాలు నాటే విధానం, బ్యాగులలో మట్టి నింపడం మొదలగు అన్ని అంశాలపై పూర్తిస్థాయిలో శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అదనపు గ్రామీణాభివృద్ధి అధికారి మాట్లాడుతూ పంచాయితీరాజ్ చట్టం ప్రకారం ప్రతి నర్సరీ నందు 85 శాతం పైగా మొక్కలు ఉండాలని, ఆ గ్రామ అవసరాలకు తగినటువంటి మొక్కల రకాలు మాత్రమే నర్సరీ నందు పెంచవలేనని, సంవత్సరంలో 365 రోజుల పాటు మొక్కలు అందుబాటులో ఉండాలని, గ్రామంలో నాటిన ప్లాంటేషన్ లలో ఏ మొక్కనైనా చనిపోతే వెంటనే నర్సరీ నుండి తీసివేసి కొత్త మొక్కను పెట్టించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ కార్యదర్శులు, క్షేత్ర సహయకులు, సాంకేతిక సహాయకులు, వన సేవకులు పాల్గొన్నారు.

# క్షేత్రస్థాయి పర్యటనలో పొలం బాట పట్టిన పినాకిని విద్యార్థులు

### ఆచరణాత్మక బోధన చేపట్టిన పినాకిల్ యాజమాన్యం

నేరేడుచర్లటౌన్ డిసెంబర్ 13 (ప్రభాతవార్త)

నేరేడుచర్ల మున్సిపాలిటీపరిధిలోని పినాకిల్ పాఠశాల 7వ తరగతి విద్యార్థినీ విద్యా ర్థులు ఉపాధ్యా యులతో కలిసి బుధవారం క్షేత్రస్థాయి పర్యటన చేశారు.భూమిని సర్వే చేయు పద్ధ,రేఖాగణితం,త్రికోణమితి వాటిని ఆధారంగా తీసుకొని సర్వే చేసా రు .విద్యార్థులందరు భూమి కొల తల ు,తరగతి గది పాఠ్యాంశాలనుక్షేత్రస్థాయి అనుభవం ద్వారా అధ్యయనం చేయడానికి పినాకిల్ పాఠశాల యాజమాన్యం ఈ పర్యటన ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా పినాకిల్ విద్యాసంస్థ చైర్మన్ షేక్ మదార్ మాట్లాడుతూ దూరాలు,కోణాలు,ఎత్తులు తదితరాలు తెలుసుకోవడానికి విద్యార్థులలో పఠనాసక్తితోపాటు స్వీయఅనుభవ జ్ఞానాన్ని పెంపొందించడానికి ఈ పర్యటనలు కృషి చేస్తాయన్నారు.క్షేత్రస్థాయి పర్యటననుంచి మంచి అనుభూతి తద్వారా క్షేత్రస్థాయిలో ఉత్పన్నమయ్యేభూమిసమస్యలకు పరిష్కారం కనుగొనవచ్చు అన్నారు.గణితం జీవితంలో ఒకభాగం అని,పినాకిల్ భూమి బడి-నూతన ఒరవడి



అనే నినాదంతో క్షేత్రస్థాయి పర్యటనకు వెళ్లామని దీని ద్వారా విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయడానికి ఈ క్షేత్ర పర్యటనలు అవసరమన్నారు.జ్ఞానం పెంపొందడం అంటే కేవలం తరగతిగదిలో బోధించడం,వినడం మాత్రమే కాదు,అనుభవపూర్వక అధ్యయనం అవసరమన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతివిద్యార్థినీ,విద్యార్థులను ఆయన అభినందించారు.

# హుజూర్ నగర్ వార్త



## శివాలయంలో భక్తుల సందడి

నేరేడుచర్లటౌన్ డిసెంబర్ 13 (ప్రభాతవార్త)



కార్తీకమాసం అనంతరం వచ్చిన పోలిపాడ్యమిసందర్భంగా బుధవారం నేరేడుచర్లలోని అన్నపూర్ణ విశ్వేశ్వరాలయం భక్తులతో కిటకిటలాడింది.పోలిపాడ్యమిప్రత్యేక అభిషేకాలు,పూజలు చేసినట్లయితే కార్తీకమాసం మొత్తం చేసినంత పుణ్యం లభిస్తుందనే నమ్మకంతో భక్తులు ఆలయపూజారి ఉగ్రదండి శివప్రసాద్‌శర్మ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక అభిషేకాలు,కుంకుమార్చనలు పూజల్లో అధిక సంఖ్యలో పాల్గొని దీపాలు వెలిగించారు.మున్సిపల్ కౌన్సిలర్ నూకల సుగుణమ్మ సత్యనారాయణరెడ్డి,పట్టణ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు నూకల సందీప్‌రెడ్డి ఆలయానికి రూ.50వేలను,స్థానిక ప్రముఖ వ్యాపారవేత్త వెంపటివెంకన్న కరుణ దంపతులు కార్తీకమాసం ప్రసాదాల పంపిణీ కోసం రూ.15వేలను,కట్ట జాజిరెడ్డి కుమారుడు కట్ట శ్రీనివాసరెడ్డి పల్లవి దంపతులు ధూపదీప నైవేద్యానికి రూ.10,116లను విరాళంగా ఇవ్వగా ఆలయ కమిటి చైర్మన్ రాచకొండ రామకోటేశ్వరరావు దాతలను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో వాసవిక్లబ్ ప్రధాన కార్యదర్శి గజ్జల కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ కార్మికుల సంక్షేమానికి సమగ్రచట్టం చేయాలి

### వ్య.కా.సం నేత ధూళిపాల ధనుంజయనాయుడు

హుజూర్‌నగర్‌రూరల్ డిసెంబర్ 13 (ప్రభాతవార్త)

తెలంగాణ రాష్ట్రంలోఉన్న వ్యవసాయ కార్మికుల అభివృద్ధికి,సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం సమగ్రచట్టం రూపొందించాలని వ్యవసాయ కార్మిక సంఘంజిల్లాప్రధాన కార్యదర్శి ధూళిపాల ధనుంజయనాయుడు డిమాండ్ చేశారు.బుధవారం హుజూర్‌నగర్ సిపిఐ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ కార్మికులు ఉపాధిలేక అలమటిస్తున్నారని అలాంటి వారికి రూ.12 వేలు ఖాతాలో జమ చేస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే హామీని అమలు చేయాలన్నారు.పట్టణ,గ్రామీణ ప్రాంతాల్లో సొంత ఇల్లులేని కార్మికులకు 125గజాల స్థలంలోరూ.5లక్షల ఆర్థికసహాయంతో ఇండ్లు నిర్మించి ఇవ్వాలన్నారు.సంవత్సరానికి 200రోజుల పని కల్పించి రోజుకూలీగా రూ.600లు ఇవ్వాలన్నారు.57సంవత్సరాలు దాటిన



కార్మికులకు రూ.4వేల పింఛన్ ఇవ్వాలన్నారు.అలాగే అర్హులందరికి రేషన్,ఆరోగ్యశ్రీకార్డులు అందించి ఆరోగ్య,ఆర్థిక భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కమిటి నాయకులు అమరారపు పున్నయ్య,సైదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండువగా ఆకాశ దీపోత్సవం

మేళ్లచెరువు డిసెంబర్ 13 (ప్రభాతవార్త)

స్థానిక శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో,శ్రీఇష్టకామేశ్వరి సమేతశ్రీస్వయంభుశంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో,శ్రీనగర్‌కాలనీలోగల శ్రీదేవి భూదేవిసమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో బుధవారం కార్తీక మాసోత్సవాలకార్యక్రమంలోభాగంగా ఆకాదీపోత్సవముల ు,దామోదరఅర్చనలు,అభిషేకములు,దీపారాధనలు,అభిషేకవలు,గుడిసేవలు కన్నులపండువగా జరిగాయి.స్థానికంగా ఉన్న అన్ని దేవాలయాల్లో ఆకాశదీపోత్సవములు,కార్తీకదామోదర అర్చనలు, అభిషేకములు,గుడిసేవలు,వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు వైభవంగా జరిగాయి.ఈ కార్యక్రమాలలోకొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ,శివ విష్ణువర్ధనశర్మ,శివధనుంజయశర్మ,యాతవాకిళ్ల భాన ుకిరణ్‌శర్మ,నల్లాన్చక్రవర్తుల వెంకటప్రసాదాచార్యులు,చెట్లూరి వాసుదేవాచార్యులు,సుదర్శనం ప్రసాదాచార్యులు.వెన్నెలకంటి సహానక్షృ ష్టమాచార్యులు,సురేంద్రశర్మ,సుధాకరశర్మ భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# కెసిఆర్‌ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే సైదిరెడ్డి

హుజూర్‌నగర్‌రూరల్ డిసెంబర్ 13 (ప్రభాతవార్త)



హైద్రాబాద్‌లోని యశోద ఆస్పత్రిలో కాలి తుంటి ఎముక ఆపరేషన్ చేసుకొని చికిత్స పొందుతున్న బిఆర్ఎస్ అధినేత,మాజీ సిఎం కెసిఆర్‌ను హుజూర్‌నగర్ మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి బుధవారం పరామర్శించారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి మాట్లాడుతూ భగవంతుని దయ వల్ల ఆరోగ్యం తొందరగా కుదుటపడి బిఆర్ఎస్‌పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని పార్టీ కార్యక్రమాలను నిర్వహించి తమను ముందుకు నడిపించాలని ఈ సందర్భంగా ఆయన

## రోడ్డు ప్రమాదంలో లారీ డ్రైవర్ మృతి

హుజూర్‌నగర్‌టౌన్ డిసెంబర్ 13 (ప్రభాతవార్త)



హుజూర్‌నగర్ పట్టణంలోని చింతలబజార్‌కు చెందిన లారీ డ్రైవర్ నారంశెట్టి అంజి (42) మంగళవారం రాత్రి రోడ్డు ప్రమాదంలో మృతిచెందారని ఎస్ఐహరికృష్ణ తెలిపారు.లారీ డ్రైవర్ అంజి డ్రైవర్ మస్తాన్ వద్ద మంగళవారం మేళ్లచెరువులో పని ఉందని చెప్పి అతని బైక్‌ను తీసుకొని వెళుతూ మార్గమధ్యలో వేపలసింగారం గ్రామశివారులో చక్కెర కాశిరెడ్డి పొలం సమీపంలో బైక్ అదుపుతప్పి వ్యవసాయ పొలంకు చెందిన ఫెన్సింగ్ స్తంభం గుద్దుకొని అక్కడికక్కడే మరణించాడని అన్నారు.వేపలసింగారం గ్రామవాసులు,పొలం యజమాని బుధవారం ఉదయం ప్రమాదం జరిగిన సంఘటనస్థలంలో మృతుడిని గుర్తించి కుటుంబసభ్యులకు సమాచారం అందజేసినట్లు మృతుని భార్య సావిత్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ఉచిత బస్సుప్రయాణం పేద మహిళలకు మేలు

హుజూర్‌నగర్‌టౌన్ డిసెంబర్ 13 (ప్రభాతవార్త)



తెలంగాణ ప్రభుత్వం మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం కల్పించడం పేదమహిళలకు ఎంతో మేలు చేస్తుందని విన్నపం ఒక పోరాటం వ్యవస్థాపక అధ్యక్షురాలు చీకూరి లీలావతి అన్నారు.బుధవారం గోపాలపురంనుండి హుజూర్‌నగర్ వరకు ఆర్టీసీ బస్సులో ప్రయాణించి ఆమె మాట్లాడుతూ పేద కార్మిక స్త్రీలకు,వివిధ కోర్సులు చదివే విద్యార్థినిలకు ఈ పథకం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు.ప్రభుత్వం బస్టాండ్ ఉన్న మూత్రశాలల్లో కనీస వసతులు కల్పించాలని ఈ సందర్భంగా ఆమె ప్రభుత్వాన్ని కోరారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

(త్రిపురారం,13డిసెంబర్,ప్రభాతవార్త):

మండల కేంద్రానికి చెందిన బైక్ మెకానిక్ ఎస్‌కె. వహీద్ అనారోగ్యంతో మృతి చెందడంతో ఆయన కుటుంబాన్ని బుధవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముడిమాళ్ల బుచ్చిరెడ్డి ,ఎంపిపి గౌరవ సలహాదారు అనుముల శ్రీనివాస్‌రెడ్డిలు పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను ఓదార్చి 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. వారి వెంట మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చిలుముల శీను, కోఆప్షన్ సభ్యులు ఎంకె.హుస్సేన్, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు అనుముల వెంకట్‌రెడ్డి మండల యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బాలకృష్ణ, ఇబ్బు రవి, తదితరులు ఉన్నారు.



# సర్పంచ్ ఎన్నికలకు ఒక సంవత్సరం గడువు పెంచాలి

భువనగిరి (ప్రభాతవార్త):
గ్రామపంచాయతీ సర్పంచుల పదవీకాలం త్వరలో పూర్తి కానున్న నేపథ్యంలో పంచాయతీ ఎన్నికలు నిర్వహించడానికి ప్రభుత్వం సన్నద్ధమవుతుంది. ఈ నేపథ్యంలో ఆయా గ్రామాల సర్పంచులు చేసిన వివిధ అభివృద్ధి పనుల బిల్లులు రాక తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారు. ఈ నేపథ్యంలో గ్రామ పంచాయతీ ఎన్నికలను సంవత్సరం కాలం పాటు నిర్వహించకుండా గడువు పెంచాలని సర్పంచులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఈ నేపథ్యంలో బుధవారం భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ సర్పంచ్‌ల ఫోరం కార్యదర్శి ఎలిమినేటి కృష్ణారెడ్డి, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్కను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. కరోనా కారణంగా అనేక అభివృద్ధి పనులు గ్రామాలలో పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ఇటీవల జరిగిన జనరల్ ఎన్నికల కారణంగా అనేక బిల్లులు పెండింగ్ పడ్డాయి అని తెలిపారు. ఒక సంవత్సరం



గడువు పెంచితే గ్రామాలలో పెండింగ్‌లో ఉన్న పనులు పూర్తి చేస్తాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచులు ననం పద్మ కృష్ణ, తంగేళ్లపల్లి కల్పన, శ్రీనివాసచారి తదితరులు పాల్గొన్నారు.




## శ్రీరాజమాత ఫౌండేషన్ ఉదారత
## 48 మంది వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

మోత్కూర్ (ప్రభాతవార్త):



శ్రీ రాజమాత ఫౌండేషన్ ఆధ్వర్యంలో మోత్కూర్ మండలంలోని పాటిమట్ల గ్రామంలో చలి తీవ్రత ఎక్కువ ఉండడం వాళ్ళ ఒంటరి మహిళలకు, వృద్ధులకు మొత్తం 48 మందికి దుప్పట్లు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథి మోత్కూర్ సబ్ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్ రెడ్డి, రాజమత ఫౌండేషన్ ఫౌండర్ ఉదయ్ కుమార్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ మనోజ్ కుమార్ రెడ్డి, సభ్యులు రచ్చ సర్వ రెడ్డి, శ్రీ రాజమత ఫౌండేషన్ ఎడ్యుకేషన్ సెంటర్ వాలంటీర్స్ పాల్గొన్నారు.

# కుంగిన చెరువు కట్ట
### ఆందోళన చెందుతున్న ప్రజలు

మోత్కూర్ (ప్రభాతవార్త):



మోత్కూర్ మున్సిపాలిటీ కేంద్రంలోని చెరువు కట్టను ట్యాంక్‌బండ్ చెరువుగా తీర్చిదిద్దిన కొద్ది రోజులకే కృంగది దసిగిపోవడంతో పట్టణ ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా మినీ ట్యాంక్ బండ్ నిర్మాణంగా నిర్మించిన చెరువు కట్ట కృంగిపోతుండడంతో నాణ్యమైన పనులు చేయలేదని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికార ఉండడంతో అప్పటి చెరువుపై మినీ ట్యాంక్ బండ్ నిర్మించిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ప్రశ్నించిన వారిపై ఎదరు ప్రశ్నలు వేసి నాణ్యంగా నిర్మించకపోవడంపై తన ఇష్టారాజ్యంగా పనులు చేసి బిల్లులు పొందాలని ఇట్ట నిర్మాణంపై ప్రభుత్వం ఎంక్వయిరీ చేసి తగు చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

## బేగంపేటలో జెల్ల పరమేష్
## యువసేన సాయం

రాజాపేట (ప్రభాతవార్త):
ఇటీవల రాజాపేట మండలం బేగంపేట గ్రామంలో మరణించిన పులి వీరంజనేయులు కుటుంబాలకు జెల్ల పరమేష్ యువసేన తరపున రూ.5వేలు విలువ చేసే నిత్యావసర సరుకులు అందజేసారు. ఈ కార్యక్రమంలో యువసేన సభ్యులు గణేష్, కనకయ్య, ప్రసాద్, నగేష్, సందీప్, కమలకర్, నాగరాజు, గణేష్, యూసుఫ్, ప్రభాకర్, ముత్యాలు, కళ్యాణ్, మనోహర్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## బొత్త ఫౌండేషన్ ఆధ్వర్యంలో మృతుని
## కుటుంబానికి బియ్యం అందజేత

తుర్కపల్లి (ప్రభాతవార్త):



తుర్కపల్లి మండలం గంధమల్ల గ్రామానికి చెందిన బొత్త వెంకటేష్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు బొత్త రాములు ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన సాప రాజయ్య మరణించడంతో వారి కుటుంబానికి 50 కిలోల బియ్యాన్ని వారి కుటుంబ సభ్యులు సాప కృష్ణయ్యకు కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు జింకల ఎల్లేష్ యాదవ్ బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా జింకల ఎల్లేష్ యాదవ్ మాట్లాడుతూ.. గ్రామంలో నేటి నుండి బొత్త ఫౌండేషన్ ఆధ్వర్యంలో మృతుల కుటుంబాలకు బియ్యంతో పాటు ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జూపల్లి తిరుపతి, ఆలేటి శ్రీశైలం, కూకట్ల మల్లయ్య, శాగ మల్లయ్య, సాప బిక్షపతి, బొత్తరాజు, ఆవుల వెంకటేష్, రానబోయిన నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## మహాలక్ష్మి పథకాన్ని రద్దు
## చేయాలని ఆటో కార్మికుల ధర్నా

అడ్డగూడూరు (ప్రభాతవార్త):



కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకాన్ని వెంటనే రద్దు చేయాలని బుధవారం మండల కేంద్రంలో ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి ఎమ్మార్వోకి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆటో యూనియన్ మండల అధ్యక్షుడు బాలెంల పరశురాములు మాట్లాడుతూ.. ఆటో కార్మికులు అప్పులు చేసి, ఫైనాన్స్‌లు తెచ్చి ఆటోలు కొన్నాం, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం ప్రవేశపెట్టడంతో ఆటో రుణాలు కట్టలేక ఆర్థికంగా కుంగిపోతున్నామని తెలిపారు. ఈ పథకం ఇలాగే కొనసాగితే రానున్న రోజుల్లో ఆటో డ్రైవర్ల పరిస్థితి దుర్భరంగా తయారైతదాన్నారు. వెంటనే ఈ పథకాన్ని నిలిపివేయాలని మండల ఆటో యూనియన్ తరపున డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గూడేపు పరమేష్, గూడెల్లి నరేస్, మందుల ప్రశాంత్, వెలిమినేటి వీరయ్య సభ్యులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి అండగా ఉంటాం
## డిసిసి అధ్యక్షుడు శంకర్‌నాయక్

వేములపల్లి, డిసెంబర్ 13 (ప్రభాతవార్త):



వేములపల్లి మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బోస్క వెంకటయ్య మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కేతావత్ శంకర్‌నాయక్, వేములపల్లిలోని బోస్క వెంకటయ్య పార్థీవ దేహంపై కాంగ్రెస్ పార్టీ జెండా కప్పి పూలమాల వేసి నివాళులర్పించారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి బోస్క వెంకటయ్య చేసిన సేవలను కొనియాడారు.

### మృతుని కుటుంబానికి రూ.5వేల ఆర్థిక సహాయం

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బోస్క వెంకటయ్య దహనం ఖర్చుల నిమిత్తం డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్‌నాయక్ మృతుని కుటుంబానికి రూ.5వేల నగదు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పుట్టల సునీతకృపయ్య, టిపిసిసి నాయకులు అమిరెడ్డి రాంరెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా వైస్ చైర్మన్ పుట్టల శ్రీనివాస్, కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తంగేళ్ల సత్తిరెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు పుట్టల పెద్దవెంకన్న, సీనియర్ కాంగ్రెస్ నాయకులు చలబట్ల శ్రీనివాస్‌రెడ్డి, పుట్టల శ్రీను, గురువయ్య, జాలిపాల వెంకట్‌రెడ్డి, పగడాల శ్రీను, సైదులు, ఎస్ఎస్‌యుఐ లీడర్ బొంగర్ల వినోద్, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మిత్రుడి కుటుంబానికి స్నేహితుల చేయుత

తుంగతుర్తి, డిసెంబర్ 13 (ప్రభాతవార్త):



మండలంలోని దేవునిగుట్ట తండాకు చెందిన గుగులోతు వెంకన్న ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న శ్రీ విద్యా భారతి హైస్కూల్ తుంగతుర్తి ఉపాధ్యాయులు, 2000-2001వ సంవత్సరం 10వ తరగతి బ్యాచ్ స్నేహితులు బుధవారం కుటుంబ సభ్యులను పరామర్శించి 50వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అతని భార్య తారాబాయికి అందజేశారు. ఈ కార్యక్రమంలో నసీరుద్దీన్, తాళ్లపల్లి సోమన్న, మల్లయ్య, స్నేహితులు వగలగాని మల్లేష్, గుండగాని సుధాకర్, గుగులోతు ఈరోజ్, వెలుగు సైదులు, అంబోతు ఈరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే బీర్లకు మంత్రి పదవి రావాలని
## ప్రత్యేక పూజలు

రాజాపేట (ప్రభాతవార్త):
ఆలేరు ఎమ్మెల్యేగా అత్యధిక మెజార్టీతో గెలుపొందిన బీర్ల ఐలయ్యకు మంత్రి పదవి రావాలని ఆకాంక్షిస్తూ బుధవారం మెదక్ జిల్లా ఏడుపాయల వన దుర్గా భవాని ఆలయంలో జాల గ్రామ ఉపసర్పంచ్ గంధమల నర్సింహులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా



మంత్రి పదవి వస్తే భవానీ మాతాకు 101 కొబ్బరికాయలతో మొక్కులు చెల్లించుకుంటామన్నారు. మంత్రి పదవి వచ్చేలా కరుణించు తల్లి అని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకుడు దొబ్బల గణేష్ ఉన్నారు.

# ఎమ్మెల్యే ను కలిసిన కాంగ్రెస్ నేతలు

రామడుగు ప్రభాతవార్త:



శాసనసభ్యుడిగా ఎన్నికైన మేడిపల్లి సత్యంను బుధవారం క్యాంపు కార్యాలయంలో మండల కాంగ్రెస్ నేతలు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పంజాల శ్రీనివాస్ గౌడ్, కాడే శంకర్, ఎంపిటిసి సభ్యులు జవ్వాజి హరీష్, గ్రామశాఖ అధ్యక్షులు కర్ణ శ్రీను, ఆసిఫ్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు జక్కుల బాబు, మండల సోషల్ మీడియా కో ఆర్డినేటర్ జవ్వాజి అజయ్, నీలం లక్ష్మణ్, చంద్రయ్య, అనిల్, శేఖర్, మల్లేశం, సుధాకర్, విజయ్ గాదం మాణిక్యం, బిరెడ్డి సంతోష్ రెడ్డి, శేఖర్, కాంతయ్య, సల్లవుద్దిన్, సత్యం, తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ఫోర్స్ విద్యార్థిని జాతీయస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపిక

రామడుగు ప్రభాతవార్త:



మండలంలోని గోపాల్‌రావుపేట ఆల్ఫోర్స్ పాఠశాలకు చెందిన జి. సుదీష్ణ ఈనెల 3న తెలంగాణ హ్యాండ్‌బాల్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఎల్బీ స్టేడియం హైద్రాబాద్ లో నిర్వహించిన జూనియర్ బాలికల పోటీలలో అత్యంత ప్రతిభ కనబర్చి ఈనెల 16 నుండి 18 వరకు ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని వారణాసిలో జరిగే జాతీయస్థాయి పోటీలకు ఎంపిక అయినట్లు విద్యాసంస్థల చైర్మెన్ వి. నరేందర్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థినిని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శిగా నూనె సత్యం

రామడుగు ప్రభాతవార్త:



మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శిగా మండల కేంద్రానికి చెందిన నూనె సత్యంను చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు నియమిస్తున్నట్లు ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు జక్కుల బాబు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు బుధవారం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చేతులమీదుగా నియామక పత్రాన్ని అందజేశారు. మండలంలో పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని కోరారు. తన నియమకానికి సహకరించిన వారందరికి నూనె సత్యం కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ప్రధాన అధ్యక్షుడు పంజాల శ్రీనివాస్ గౌడ్, కాడే శంకర్, ఎంపిటిసి సభ్యులు జవ్వాజి హరీష్, ఆసిఫ్, మండల సోషల్ మీడియా కో ఆర్డినేటర్ జవ్వాజి అజయ్, గ్రామశాఖ అధ్యక్షులు కర్ణ శ్రీను, నీలం లక్ష్మణ్, చంద్రయ్య, అనిల్, శేఖర్, గాదం మాణిక్యం, బిరెడ్డి సంతోష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పార్థివ దేహాలకు నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి మాజీ శాసన సభ్యులు సుంకె రవిశంకర్ పార్థివ దేహాలకు నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. చొప్పదండి పట్టణానికి చెందిన మాచర్ల హన్మంతు అనారోగ్యంతో మృతి చెందగా ఆయన సందర్శించి భౌతిక గాయానికి నివాళులు అర్పించి కుటుంబసభ్యులను ఓదార్చారు. అనంతరం మండల పరిధిలోని ఆర్నకొండ గ్రామానికి చెందిన తమ్మడి కొమురయ్య గుండెపోటుతో మరణించగా పార్థివ దేహానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ మాచర్ల సౌజన్య వినయ్‌కుమార్, ఎంపిటిసి గొల్ల సునంద గట్టయ్య, జిల్లా మున్సిపల్ కౌన్సిల్ ఫోరం వద్దూరి గంగరాజు, మాజీ మార్కెట్ కమిటి చైర్మెన్ ఆరెల్లి చంద్రశేఖర్ గౌడ్, మాజీ కో ఆప్షన్ జహీరొద్దిన్, సీపెల్లి గంగయ్య, చోటు, భూమయ్య, రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీలకు శ్రీప్రగతి విద్యార్థి ఎంపిక

రామడుగు ప్రభాతవార్త:



స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఆధ్వర్యంలో నిర్వహించిన తైక్వాండో పోటీలలో అండర్ 25 కెజిఎస్ విభాగంలో శ్రీ ప్రగతి హై స్కూల్‌కి చెందిన ఆరవ తరగతి విద్యార్థి బొజ్జ ప్రణయ్ అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ రాధాకృష్ణ తెలిపారు. అనంతరం విద్యార్థిని బొజ్జ ప్రణయ్ తైక్వాండో మాస్టర్ సంతోష్‌ను పాఠశాల యాజమాన్యం ప్రిన్సిపాల్ ఉ పాధ్యాయులు అభినందించారు.

## నిరవధిక సమ్మెలో పోస్టాఫీస్ సిబ్బంది

చొప్పదండి ప్రభాతవార్త:

అపరిష్కృత సమస్యల సాధనకోసం అఖిలభారత నిరవధిక సమ్మెకు పిలుపునివ్వడంతో చొప్పదండిలోని గ్రామీణ తపాల ఉద్యోగులు నిరవధిక సమ్మెలో పాల్గొన్నారు. ఈ మేరకు ఎన్ఎఫ్‌పిఇ చొప్పదండి సబ్ ఆఫీస్‌లో పనిచేస్తున్న 15 గ్రామీణ పోస్టాఫీస్ కార్యాలయాలు, సబ్ కార్యాలయాల జిడిఎస్ ఉద్యోగులు సమ్మెలో పాల్గొన్నారు. 2016లో కేంద్ర ప్రభుత్వం నియమించిన కమలేష్ చంద్ర కమిటి సిఫారసులు అమలు చేయాలని పనికి తగ్గ వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. తపాల సేవలో బాగంగా ఉత్తరాల బట్వాడా నగదు డిపాజిట్లు ఆసరా పింఛన్లు ఐపిపి సేవలు నగదు విత్‌డ్రాలు తదితర సేవలు నిలిపివేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో పోస్టాఫీస్ సిబ్బంది దొంత లక్ష్మణ్, కొడూరి రాజశేఖర్, దామేర రోహిత్ రెడ్డి, బీమనాథుని సుధాకర్, మహేశ్వరచారి, రాజకుమార్, గాజుల సుదీష్ణ, లావణ్య, శైలజ, వంశీ, లవన్‌కుమార్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.




## అయ్యప్ప ఆలయ అభివృద్ధికి విరాళం


చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర అయ్యప్ప ఆలయ అభివృద్ధికి మండల పరిధిలోని ఆర్నకొండ గ్రామానికి చెందిన ముల మణిశంకర్ రెడ్డి విరాళం అందించి భక్తిని చాటుకున్నారు. ఈ మేరకు ఆలయ కమిటి చైర్మెన్ బొడిగె వెంకటేష్ గౌడ్‌కు 5016 రూపాయల నగదును అందించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప భక్తులు చేపూరి సత్యనారాయణ గౌడ్, ఉసికె రాజశేఖర్ రెడ్డి, పూసాల సతీష్, ఎన్నం మునిందర్, మునిగాల సుధాకర్ గౌడ్, మేడి మల్లేశం గౌడ్, మాచర్ల శ్రీనివాస్, పలువురు భక్తులు పాల్గొన్నారు.

## నర్సరీ ప్రతిపాదన రద్దు చేయాలని వినతి

చొప్పదండి ప్రభాతవార్త:



మండల పరిధిలోని గుమ్లాపూర్ గ్రామంలో వేణుగోపాల స్వామి గుడిముందు స్థలంలో నర్సరీ పెంచేందుకు ప్రతిపాదనలు అధికారులు చేశారని వాటిని తక్షణమే రద్దు చేయాలని ఎంపిటిసి బత్తుల లక్ష్మీనారాయణ, మాజీ సర్పంచ్ ముప్కె వెంకట్‌రెడ్డి, పలువురు గ్రామస్తులు ఎంపిడిఒకు వినతి పత్రం అందజేశారు. వేణుగోపాల స్వామి ఆలయం ముందు ప్రతి సంవత్సరం గ్రామస్తులు స్వామి వారి కళ్యాణం, శ్రీరామనవమి, బతుకమ్మ ఉత్సవాలను నిర్వహిస్తుంటారని నర్సరీ ఆ ప్రదేశంలో ఏర్పాటు చేస్తే గ్రామస్తులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతాయని అన్నారు. తక్షణమే ఈ ప్రతిపాదనను రద్దు చేయాలని కోరారు.

## మంత్రి పొన్నం గద బహుకరించిన పద్మాకర్ రెడ్డి

చొప్పదండి ప్రభాతవార్త:



రాష్ట్ర రోడ్డు రవాణ బిసి సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్ మంత్రి హోదాలో తొలిసారి కరీంనగర్ నగరంకు చేరుకోవడంతో కొండగట్టు ఆంజనేయస్వామి సన్నిధానంలో పూజలు నిర్వహించిన గదను కాంగ్రెస్ పార్టీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి జిల్లా బిసి సెల్ చైర్మెన్ పులి ఆంజనేయులు గౌడ్ జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రామిడి రాజిరెడ్డి బహుకరించారు. పొన్నం హయంలో రాష్ట్ర అభివృద్ధి సుసాధ్యం అవుతుందని వారి ఆశాబావాన్ని వ్యక్తం చేశారు.

# రెండవ రోజుకు చేరిన గ్రామీణ తపాలా ఉద్యోగుల సమ్మె

**భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:**

భూదాన్ పోచంపల్లి గ్రామీణ తపాలా ఉద్యోగుల సమ్మె పోస్ట్ ఆఫీస్ వద్ద నిరవధిక సమ్మె రెండవ రోజుకి చేరుకుంది. మా యొక్క డిమాండ్లు కమలేష్ చంద్ర కమిటీ సిఫారసును వెంటనే అమలు చేయాలని, రెగ్యురేషన్ ఎంప్లాయిస్‌కు ఇచ్చిన ఇంక్రిమెంటు ఇవ్వాలని గ్రూప్ ఇన్సూరెన్స్ ఐదు లక్షల ఇవ్వాలని, మేము చేసే సేవింగ్‌ను వర్క్‌లోడ్ లోకి తీసుకోవాలని, దేశవ్యాప్తంగా నిరవధిక సమ్మె 100 శాతం నేటికి చేరుకున్నదన్ని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఏఐజీడీఎస్ నాయకులు బ్రాంచ్ పోస్ట్ మాస్టర్లు, ఏబీపీఎం పాల్గొన్నారు. ఏజీడీఎస్ నాయకులు బిపిఎం కే.కుమార్, వై.యాదగిరి,



భాను కుమార్, కే.సత్తిరెడ్డి, ఏ.సీతారాములు, ఎం.భాను ప్రకాష్ పాల్గొన్నారు.

# రెడ్ క్రాస్ ఉచిత వైద్య సేవలు అభినందనీయం

**మోటకొండూర్ ప్రభాతవార్త:**

మోటకొండూర్ మండల పరిధిలోని చాడ గ్రామపంచాయతీ పిట్టలగూడెం గ్రామంలో ఇండియన్ రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో 60 సంవత్సరాలు పైబడిన వయోవృద్ధులకు ఉచిత వైద్య శిబిరం బుధవారం నిర్వహించి మందులను అందజేశారు. అనంతరం పిట్టల గూడెం గ్రామంలో ఉండేలో ప్రజల జీవనవిధానం, ప్రభుత్వం నుంచి వారికి అందుతున్న పథకాల గురించి అడిగి తెలుసుకున్నారు. నివసించటానికి గూడుకూడ సరిగా లేని వారికి 45 గుడిసెలపై టాటి పత్రీలను, వృద్ధులకు చలికాలంలో చలివేయకుండా ఉండేందుకు 48 మందికి రగ్గులను అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా తెలంగాణ రాష్ట్ర రెడ్ క్రాస్ చైర్మన్ అజయ్ మిస్రా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రెడ్ క్రాస్‌కు రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు అప్పగించిన పనులను దిగ్విజయంగా ప్రజల్లోకి తీసుకెల్లడమేకాకుండా ప్రజలను చైతన్య వంతులను చేస్తున్నారని, అందుకు సహకరించిన సభ్యులందరిని అభినందించారు. జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ లక్ష్మీ నర్సింహారెడ్డి మాట్లాడుతూ.. జిల్లాలో ఇప్పటివరకు 16 క్యాంపులను పూర్తి చేశామని తెలిపారు. డివిజన్ చైర్మన్ సిద్ధి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. యాదాద్రి జిల్లాలో ఇప్పటివరకు నిర్వహించిన క్యాంపులకు సహకరించిన డాక్టర్ విజయ్, వైరి వైద్య బృందంకు, రెడ్ క్రాస్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ తెలంగాణ రాష్ట్ర సీఈఓ మదన్ మోహన్ మాట్లాడుతూ.. యాదాద్రి జిల్లా అభివృద్ధికి రెడ్ క్రాస్ ఎల్లప్పుడూ ముందంజలో ఉంటుంది అన్నారు. ఈ కార్యక్రమంలో స్వర్ణలత, దిడ్డి బాలాజీ, అంజయ్య, జంపాల అంజయ్య, శ్రీనివాస్, హమీద్, ఉపేధర, స్పందన, రేణుకా, మోత్కూరు రెడ్ క్రాస్ చైర్మన్ ఓ.సత్యనాథ్, సెక్రెటరీ మంగేష్, ముప్ప వెంకట్ రెడ్డి, అనిల్, బాలంల మధు తదితరులు పాల్గొన్నారు.



# కోరుకొండ సైనిక పాఠశాలలో ప్రవేశానికై దరఖాస్తులు

**భువనగిరి ప్రభాతవార్త:**

2024-25 విద్యా సంవత్సరానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విజయనగరం జిల్లా కోరుకొండ సైనిక పాఠశాలలో 6వ తరగతి, 9వ తరగతులలో ప్రవేశానికై నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ప్రకటనను వెలువరించిందని జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. దీని ప్రకారం ఆరవ తరగతిలో బాల బాలికల ప్రవేశం కొరకు 10 నుండి 12 సంవత్సరాల వయసు, 31.03.2023 వరు ఉండి 5వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలని, 9వ తరగతి బాలబాలికల ప్రవేశం కొరకు 13 నుండి 15 సంవత్సరాల వయసు, 31,03,



2024 వరకు ఉండి 8వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలని తెలిపారు. జనరల్, ఎక్స్ సర్వీస్ మెన్, రక్షణ దళాలో పని చేయువారు, ఓబీసీ విద్యార్థుల ప్రవేశ పరీక్ష ఫీజు రూ.650గా, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు రూ.500గా నిర్ణయించారని తెలిఆరు. వెబ్ సైట్ ద్వారా ఆన్లైన్‌లో దరఖాస్తు సమర్పించాలని, ఆన్లైన్ దరఖాస్తు చివరి తేదీ 16.12.2023 సాయంత్రం 5 గంటల వరకు ఉంటుందని, ప్రవేశ పరీక్ష ఆన్లైన్ ఫీజు చెల్లించుటకు చివరిత 16.12.2023 రాత్రి 11:50 గంటల వరకు కలదని, ప్రవేశ పరీక్ష 21.01.2024 ఆదివారం రోజున ఓఎంఆర్ పద్ధతి ద్వారా నిర్వహించబడుతుందని తెలిపారు.

# గ్రామీణ తపాలా ఉద్యోగుల దేశవ్యాప్త నిరవధిక సమ్మె

**భువనగిరి ప్రభాతవార్త:**

గ్రామీణ తపాలా ఉద్యోగులు వారి న్యాయమైన డిమాండ్ల కొరకు దేశవ్యాప్తంగా నిరవధిక సమ్మె సాగుతుంది. దీనిలో భాగంగా రెండవ రోజు సమ్మెలో జిడిఎస్ ఉద్యోగులకు దేశవ్యాప్తంగా 2 లక్షల మంది నేడు సమ్మె బాటలో ఉన్నారు. న్యాయమైన కోరికలను నెరవేర్చమని, కమలేష్ చంద్ర కమిటీ సానుకూల సిఫారసును అమలు చేయమని భువనగిరి హెడ్ పోస్ట్ ఆఫీస్ ముందు ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షుడు సత్తయ్య బీపీఎం తీవ్రంగా ఖండిస్తున్నారు. ఈ సమావేశానికి భువనగిరి సబ్ డివిజన్ కింద ఉన్న అన్ని పోస్ట్ ఆఫీసులు భువనగిరి పోస్ట్ ఆఫీస్ ధర్నాలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో తపాలా ఉద్యోగులు తపాల సేవలను నిలిపివేసి ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి వచ్చిన జీడీఎస్‌లందరికీ కేంద్ర కమిటీ పిలుపుమేరకు భువనగిరి హెడ్ ఆఫీస్ ముందు ధర్నా చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి బీపీఎం లక్ష్మీ నరసయ్య, వెంకటయ్య, బిపిఎం మారయ్య, అంజయ్య, మురళి భాస్కర్ సత్తిరెడ్డి, వినయ్, సుకన్య, బీపీఎం ఉమారాణి, సునీత, సహారా లతీఫ్ నరసయ్య తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు. నిరవధిక సమ్మెను విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా అధ్యక్షులు సత్తయ్య కోరారు.



# విద్యార్థులకు పరిశుభ్రత ఆరోగ్యంపై అవగాహన

**భూధాన్‌పోచంపల్లి, ప్రభాతవార్త :**



భూధాన్‌పోచంపల్లి మండలంలోని పిల్లాయిపల్లి జడ్పీహెచ్ఎస్ స్కూల్ నందు రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమం (ఆర్ఎస్‌కే)లో భాగంగా విద్యార్థులకు పరిశుభ్రత, ఆరోగ్య అంశంపై అవగాహన, వైద్యపరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా పుట్టుకతో వచ్చే సమస్యలు, గుండె, కంటి, దంత, చర్మ సమస్యలకు పరీక్షలు చేశారు. వ్యాధి అధికమున్న వారిని రిఫర్ చేశారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డా.ఏ.దీపక్, ఫార్మసిస్టు పద్మ, డా.నజీం, ప్రేమలత, ఏఎన్ఎంలు ఆషా, ఆర్‌బీఎస్‌కే చంటుప్పల్ టీం బీ.పాల్గొన్నారు.

# దర్గా గంధం ఊరేగింపుకు రావాలని ఎమ్మెల్యేకు ఆహ్వానం

**భువనగిరి ప్రభాతవార్త:**



భువనగిరి పట్టణంలోని స్థానిక చెరువు కట్ట వద్ద గల ఉజలే షా దర్గా గంధం ఈనెల 15వ తేదీన నిర్వహించడం జరుగుతుందని కమిటీ సభ్యులు తెలిపారు. గంధం ఊరేగింపుకు రావాలని స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డిని హైదరాబాదులో కలిసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో దర్గా కమిటీ సభ్యులు ఎండి.జియా ఉద్దీన్, ఉసామోద్దీన్, సిరాజ్ ఉద్దీన్, సుజాద్దీన్, శామ్స్ ఉద్దీన్, సమీర్, ఇంతియాజ్, ఆమెర్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలిపిన అయోధ్య రెడ్డి

**తుర్కపల్లి ప్రభాతవార్త:**

ముఖ్యమంత్రి ముఖ్య ప్రజా సంబంధాల అధికారిగా ని యమితులైన తుర్కపల్లి మండల కేంద్రానికి బోరెడ్డి అయోధ్య రెడ్డి బుధవారం సీఎం రేవంత్ రెడ్డి నివాసంలో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచి సీఎం కార్యాలయంలో సిపి ఆర్ఓగా నియమించినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు.

